అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
అనతి కాలంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ పాఠకుల హృదయాలలో చెరగని ముద్రవేసుకుంటున్న మీ మా 'అక్షర విజేత' సమగ్ర తెలుగు దిన పత్రిక యందు రెండు తెలుగు రాష్ట్రాలలో జిల్లాల వారీగా ఎడిషన్లను ప్రారంభిస్తున్న దిన పత్రిక అక్షర విజేత కి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ఈ క్రింది జిల్లాల నుంచి జిల్లా బ్యూరో ఇంచార్జీలు, స్టాఫ్ రిపోర్టర్‌లు, నియోజకవర్గ వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేఖర్లు కావలెను.
హైదరాబాద్, ఆదిలాబాద్, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల్, కామరెడ్డి, కరీంనగర్, కొమరంభీం, మహబూబ్‌నగర్, మంచిర్యాల, మెదక్, ములుగు, నిర్మల్, నాగర్ కర్నూల్, నారాయణ పేట్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, యాదాద్రి భువనగిరి, వనపర్తి, పెద్దపల్లి, వరంగల్ రూరల్ చిత్తూరు, కర్నూల్, విజయవాడ, గుంటూరు, శ్రీకాకుళం, నెల్లూరు, కడప, విజయనగరం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణ, ప్రకాశం, అనంతపురం, విశాఖపట్టణం
కనీస విద్యార్హత, సమకాలీన సమస్యలపై అవగాహన తెలుగు భాషపై ప్రావీణ్యం జిల్లాలో టీంను నడిపిన అనుభవం కలిగిన అభ్యర్థులు ఈ క్రింది నెంబర్‌లకు సంప్రదించగలరు. అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర
విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి: 04 సంచిక: 169 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ 19 శుక్రవారం జులై 2024 పేజీలు: 13 వెల: రూ. 6/-

కారు, పతంగ్ దూరం

BHARAT RASHTRA SAMITHI

ALL INDIA MAJLIS-E-ITTEHADUL

బీజేపీ, బీఆర్ఎస్ డీల్ కారణమా !

> ఎంఐఎం పార్టీ చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ లేవనెత్తిన అంశాలు, బీఆర్ఎస్ పార్టీపై వేసిన ప్రశ్నలు చూస్తే.. ఈ రెండు పార్టీల మధ్య సఖ్యత చెడిందా? అనే అనుమానాలు రాకమానవు.కొన్ని రోజులుగా బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అవుతుందనే వార్తలు వస్తున్నాయి. బిడ్డ కవితను జైలు నుంచి బయటికి తీసుకురావడానికి బీఆర్ఎస్ పార్టీ.. బీజేపీ పెద్దలతో డీల్ కుదుర్చుకున్నట్టు ఆరోపణలు వచ్చాయి. ఈ డీల్ కోసం కేటీఆర్, హరీశ్ రావులు ఢిల్లీకి వెళ్లారని, సూత్రప్రాయంగా అంగీకారం కుదిరిందని, ఈ ఒప్పందంలో భాగంగా బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీలు బీజేపీలోకి వెళ్లుతారనే ప్రచారం కూడా జరిగింది.

ఉప్పు నిప్పులా...బేజీపీ, ఎంఐఎం

మొన్నటి వరకు సఖ్యంగా మెలిగిన ఎంఐఎం

కారు, పతంగ్ పార్టీల మధ్య సఖ్యత చెడిందా!

ఓవైసీ వ్యాఖ్యలు దేనికి సంకేతం ?

హైదరాబాద్, జూలై 18, మజ్లిస్ పార్టీ బీఆర్ఎస్ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చింది. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లోనూ ఈ పార్టీల మధ్య స్నేహపూర్వక పోటీ మాత్రమే ఉంటూ వచ్చింది. మాజీ సీఎం కేసీఆర్, ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీకి కూడా మంచి స్నేహం ఉన్నది. రాష్ట్రంలో అధికారంలో ఉన్నపార్టీతో సయోధ్య కుదుర్చుకునే పద్ధతిని మజ్లిస్ పార్టీ అవలంబించింది. ఉమ్మడి రాష్ట్రంలో అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉన్నప్పుడు ఇదే మజ్లిస్ పార్టీ ఆ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చింది. ఆ తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వానికి సపోర్ట్‌గా ఉంటూ వచ్చింది. మొన్నటి వరకూ బీఆర్ఎస్‌తో సఖ్యంగానే మెలిగింది. కాంగ్రెస్ పార్టీ స్నేహ హస్తం అందించినా మజ్లిస్ పార్టీ మాత్రం సస్పెన్స్‌లోనే

మిగతా 2లో

నీట్-యూజీపై ఎన్‌టీఏకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు..!

నీట్-యూజీ 2024 ప్రశ్నాపత్రాల లీక్, పరీక్షల్లో అవకతవకలు జరిగాయంటూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు గురువారం మరోసారి విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది.

2

23 నుంచి శాసనసభ సమావేశాలు

24 నుంచి శాసనమండలి సమావేశాలు

25 లేదా 26వ తేదీల్లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న ప్రభుత్వం

శాసనసభ, మండలి సమావేశాలకు నోటిఫికేషన్ జారీ అయింది. ఈ నెల 23 నుంచి శాసనసభ, 24 నుంచి శాసనమండలి సమావేశాలు ప్రారంభం కానున్నాయి. 23న ఉదయం 11 గంటలకు శాసనసభ ప్రారంభం కానుంది. శాసనసభ సమావేశాల నేపథ్యంలో జులై 25 లేదా 26వ తేదీల్లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది కాంగ్రెస్ ప్రభుత్వం.పది రోజుల పాటు అసెంబ్లీ నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది.

2

2025 డిసెంబర్ నాటికి

పాలమూరు ప్రాజెక్టుల పూర్తి

ప్రాజెక్టుల నిర్మాణానికి రూట్‌మ్యాప్

మేడిగడ్డపై 20న ఢిల్లీలో సమావేశం

మంత్రి యన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి

రాష్ట్రంలోని ప్రాజెక్టుల నిర్మాణాల వేగవంతానికి నీటి పారుదల శాఖా రూట్ మ్యాప్ రూపొందించుకుందని రాష్ట్ర నీటి పారుదల ,పౌర సరఫరాల శాఖామంత్రి యన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల మహబూబ్‌నగర్ పర్యటనలో భాగంగా ఇచ్చిన హామీ మేరకు 2025 డిసెంబర్ నాటికి ఆ జి ల్లాలో ప్రాజెక్టుల నిర్మాణాలు పూర్తి చేసేందుకు ప్రణాళికలు రూపొందించుకున్నట్లు ఆయన వెల్లడించారు.

2

స్థానిక ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే రుణమాఫీ డ్రామా

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ డ్రామా చేస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు.

2

కండువా మారిందోచ్...!

బీఆర్ఎస్‌లో మొదలైన ప్రక్షాళన

పార్టీ పేరుకు మార్పులు...

తాజాగా టీఆర్ఎస్ ఖండువాతో హరీష్‌రావు

హైదరాబాద్ జులై 18 బీఆర్ఎస్‌లో ప్రక్షాళన మొదలైందా? నేతలంతా పార్టీ విడిచి పోవడంతో గులాబీ నేత కేసీఆర్ ఆలోచనలో పడ్డారా? పార్టీ డౌన్‌ఫాల్‌కు కారణాలు వెతుకుతున్నారా? పార్టీకి మునుపటి ఫామ్ రావాలంటే పార్టీ పేరు నుంచి మార్పులు చేస్తున్నారా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. తాజాగా రీసెంట్‌గా పటాన్‌చెరులో మీటింగ్‌లో మాజీమంత్రి హరీష్‌రావు టీఆర్ఎస్ కండువాతో దర్శనమిచ్చారు. దీంతో బీఆర్ఎస్ పేరు కాస్త టీఆర్ఎస్‌గా మారిపోయిందనే ప్రచారం జోరుగా సాగుతోంది.బీఆర్ఎస్‌లో ప్రక్షాళన మొదలైంది. పార్టీకి పూర్వవైభవం సాధించేందుకు కేసీఆర్ తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. తొలుత పార్టీ పేరు నుంచే మార్పుకు శ్రీకారం చుట్టునట్టు కనిపిస్తోంది. టీఆర్ఎస్ అంటే తెలంగాణ రాష్ట్ర సమితి. పార్టీ ప్రారంభం నుంచి ఇదే పేరుతో కంటిన్యూ అయ్యింది. రెండుసార్లు ఇదే పేరుతో అధికారంలోకి వచ్చింది ఆ పార్టీ.జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పాలని భావించి టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా పేరు మార్చారు కేసీఆర్. పేరు మార్చిన మూడేళ్లకే రాష్ట్ర రాజకీయాలకు దూరమయ్యారు. చివరకు పార్టీ చతికిలపడిపోయింది. నేతలు వలసబాట పట్టారు. కవిత జైలు పాలుకాగా, కేసీఆర్‌ను

వివిధ కమిషన్లు వెంటాడుతున్నాయి. బీఆర్ఎస్ తన అస్తిత్వం నిలబెట్టుకునేందుకు ఇప్పుడు పోరాడుతోంది.తెలంగాణ పేరుతో పుట్టిన పార్టీ.. తెలంగాణ అనే పేరు తొలగించగానే దాని కథ ముగిసింది. బీఆర్ఎస్ అంటే తెలంగాణతో బంధం తెగిపోయిందనే భావన నేపథ్యంలో మళ్లీ సెంటిమెంట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు కనిపిస్తోంది. ఈ క్రమంలో మార్పులు చేపట్టినట్టు తెలుస్తోంది. తాజాగా పటాన్‌చెరు పార్టీ కార్యకర్తల మీటింగ్‌లో మాజీమంత్రి హరీష్‌రావు టీఆర్ఎస్

మిగతా 2లో

హైకోర్టు సీరియస్

కుక్కల దాడిని ప్రభుత్వం పట్టించుకోవడం లేదు

పరిష్కార మార్గాలు అన్వేషించండి: హైకోర్టు

జవహర్ నగర్‌లో వీధికుక్కల దాడిలో చిన్నారి మృతి చెందిన ఘటనపై తెలంగాణ హైకోర్టు సీరియస్ అయ్యింది. కుక్కల దాడిని రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదంటూ అసహనం వ్యక్తం చేసింది. శునకాల బారి నుంచి పిల్లలను రక్షించేందుకు పరిష్కార మార్గాలను అన్వేషించాలని సూచించింది. వచ్చే వాయిదాకు పరిష్కార మార్గాలతో రావాలని సూచించింది.

2

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

కండువా మారిందోచ్ !

కండువాతో దర్శన మిచ్చారు.ఆ పార్టీలో ఇది ఆసక్తికరంగా మారింది. పార్టీ పేరు మార్చాలనే హైకమాండ్ సూచన మేరకు ఆయన టీఆర్ఎస్ కండువా ధరించారా? బీఆర్ఎస్ కండువాలు లేకపోవడంతో దాన్ని వేసుకున్నారా? అన్న ప్రశ్నలు రైజ్ అవుతున్నాయి. టీఆర్ఎస్ కండువాతో హరీష్‌రావు కనిపించడం పెద్ద చర్చకు దారితీసింది. అయినా పేరు మార్చితే ఏముంటుందని, నేతల మనసు మారాలని అంటున్నవాళ్లూ ఆ పార్టీలో లేక పోలేదు.

నీట్-యూజీపై ఎన్‌టీఏకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు..!

ఢిల్లీ: నీట్–యూజీ 2024 ప్రశ్నాపత్రాల లీక్, పరీక్షల్లో అవకతవకలు జరిగాయంటూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు గురువారం మరోసారి విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. విద్యార్థులు సాధించిన మార్కులను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించింది. అయితే, విద్యార్థుల గుర్తింపును గోప్యంగా ఉంచాలని సూచించింది. విద్యార్థుల గుర్తింపును గోప్యంగా ఉంచాలని.. పరీక్షా కేంద్రం, నగరాల వారీగా ఫలితాలను వెల్లడించాలని చెప్పింది. కేసు విచారణను ఈ నెల 22వ తేదీకి వాయిదా వేసింది. నీట్ పరీక్షలపై దాఖలైన పిటిషన్లపై సీజేఐ చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం విచారించింది. విచారణ సందర్భంగా విస్తృత స్థాయిలో పరీక్ష పవిత్రత దెబ్బతిన్నదని గుర్తిస్తేనే రీటెస్ట్‌కు ఆదేశించగలమని స్పష్టం చేసింది. పిటిషనర్లకు వచ్చిన కనీస మార్కులపై సమాచారం ఇవ్వాలని కేంద్రాన్ని ఆదేశించింది. సొలిసిటర్ జనరల్ వెల్లడించిన వివరాల ప్రకారం.. 131 మంది విద్యార్థులు మాత్రమే రీటెస్ట్ కోరుతున్నారని.. సామాజిక పరిణామాల దృష్ట్యా నీట్ పరీక్షకు సంబంధించిన పిటిషన్ల విచారణకు తాము ప్రాధాన్యం ఇస్తామని సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ స్పష్టం చేశారు. ఈ వ్యవహారంలో కోర్టు నుంచి చివరకు ఎలాంటి తీర్పు వస్తుందోనని లక్షలాది మంది విద్యార్థులు ఎదురుచూస్తున్నారని తెలిపారు. పిటిషనర్లు, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నుంచి మరింత సమాచారాన్ని అడిగారు. మెడికల్ సీట్లు ఎన్ని ఉన్నాయి? పిటిషన్లు వేసిన విద్యార్థులు పొందిన కనీస మార్కులు ఎన్ని? అసలు ఎంతమంది విద్యార్థులు కోర్టును ఆశ్రయించారు? అంటూ సీజేఐ ప్రశ్నించారు. పరీక్ష రాసిన 23లక్షల మందిలో లక్ష మంది మాత్రమే వైద్య కళాశాలల్లో ప్రవేశం పొందుతారని.. విస్తృతస్థాయిలో పేపర్ లీక్ జరిగిందని తేలితే రీ టెస్ట్ నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ప్రస్తుతం సీబీఐ విచారణ జరుగుతుందోని.. దర్యాప్తు సంస్థ వెల్లడించిన వివరాలు బయటపెడితే దర్యాప్తుపై ప్రభావం పడుతుందని అభిప్రాయపడ్డారు.

23 నుంచి శాసనసభ సమావేశాలు

హైదరాబాద్ జూలై 18 శాసనసభ, మండలి సమావేశాలకు నోటిఫికేషన్ జారీ అయింది. ఈ నెల 23 నుంచి శాసనసభ, 24 నుంచి శాసనమండలి సమావేశాలు ప్రారంభం కానున్నాయి. 23న ఉదయం 11 గంటలకు శాసనసభ ప్రారంభం కానుంది. శాసనసభ సమావేశాల నేపథ్యంలో జులై 25 లేదా 26వ తేదీల్లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది కాంగ్రెస్ ప్రభుత్వం.పది రోజుల పాటు అసెంబ్లీ నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ పది రోజుల్లో రైతు భరోసా, కొత్త ఆర్ఓఆర్ చట్టం, తెలంగాణ లోగో మార్పు, తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుతో పాటు పలు బిల్లులపై అసెంబ్లీలో చర్చించాలని ప్రభుత్వం నిర్ణయించింది.అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో గత కొద్ది రోజుల నుంచి డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ఆయా శాఖల అధికారులతో వరుసగా చర్చలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఏయే శాఖలకు కేటాయింపులు ఎలా జరపాలనే అంశంపై సుదీర్ఘ కసరత్తు చేస్తున్నారు అధికారులు.

మేడిపల్లిలో కన్న కూతురిపై కీచక తండ్రి లైంగిక దాడి

మేడిపల్లి జూలై 18: కన్న కూతురిపై లైంగికదాడికి పాల్పడిన కీచకుడిని పోలీసులు అరెస్టు చేసిన సంఘటన రాచకొండ కమిషనరేట్ పరిధిలోని మేడ్చల్ జిల్లా మేడిపల్లి పిఎస్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం?.. మేడిపల్లిలోని సాయి నగర్ లో నివాసం ఉంటున్న ఓ వ్యక్తి తన కుటుంబంతో కలిసి ఉంటున్నాడు. హాస్టల్ లో ఉండి చదువుకుంటున్న తన మైనర్ కూతురును ఇంటికి తీసుకొచ్చి ఇంట్లో తల్లి లేని సమయంలో బాలికపై బలాత్కారం చేశాడు. అనంతరం జరిగిన విషయం పక్కింటి మహిళకు తెలియడంతో పోలీసులకు సమాచారం ఇచ్చింది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు జరిపి నిందితుడిని అదుపులోకి తీసుకుని పోక్సో చట్టం ప్రకారం కేసు నమోదు చేశారు. ఈ రోజు మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచి రిమాండ్ కు తరలిస్తామని పోలీసులు తెలిపారు.

కారుకు... పతంగ్... దూరం...

పెట్టింది. కానీ, తాజాగా ఎంఐఎం పార్టీ చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ లేవనెత్తిన అంశాలు, బీఆర్ఎస్ పార్టీపై వేసిన ప్రశ్నలు చూస్తే.. ఈ రెండు పార్టీల మధ్య సఖ్యత చెడిందా? అనే అనుమానాలు రాకమానవు.కొన్ని రోజులుగా బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అవుతుందనే వార్తలు వస్తున్నాయి. బిడ్డ కవితను జైలు నుంచి బయటికి తీసుకురావడానికి బీఆర్ఎస్ పార్టీ.. బీజేపీ పెద్దలతో డీల్ కుదుర్చుకున్నట్టు ఆరోపణలు వచ్చాయి. ఈ డీల్ కోసం కేటీఆర్, హరీశ్ రావులు స్వయంగా ఢిల్లీకి వెళ్లారని, సూత్రప్రాయంగా అంగీకారం కుదిరిందని, ఈ ఒప్పందంలో భాగంగా త్వరలోనే బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీలు బీజేపీలోకి వెళ్లుతారనే ప్రచారం కూడా జరిగింది. పలు మీడియా సంస్థలు ప్రముఖంగా వార్తలనూ ప్రచురించాయి. ఈ వార్తలను పేర్కొంటూ అసదుద్దీన్ ఒవైసీ బీఆర్ఎస్ పై ప్రశ్నలు కురిపించారు.బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అవుతుందనే వార్తలు కొన్ని ఇంగ్లీష్ పత్రికల్లో వచ్చాయని, వాటిపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం బీఆర్ఎస్ పార్టీకి ఉన్నదని అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. నిజంగానే బీఆర్ఎస్ పార్టీ.. బీజేపీలో విలీనం అవుతుందా? లేక బీజేపీతో కూటమి ఏర్పాటు చేసుకుంటుందా? అని సూటిగా ప్రశ్నించారు. ఈ ప్రశ్నలు మీడియాలో వస్తున్నాయని, కాబట్టి, వీటికి సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత బీఆర్ఎస్ పార్టీపై ఉన్నదన్నారు.రాష్ట్రంలోనే కాదు.. దేశ రాజకీయాల్లోనూ బీజేపీ, ఎంఐఎం ఉప్పు నిప్పు అన్నట్టుగా ఉంటున్నాయి. బీజేపీకి వ్యతిరేకంగా ఎంఐఎం బరిలో నిలబడుతున్నది. తరుచూ ఈ రెండు పార్టీల మధ్య మాటల యుద్ధం కూడా జరుగుతూ ఉంటుంది. ముఖ్యంగా మతపరమైన అంశాల్లో ఈ రెండు పార్టీలు తీవ్రంగా విభేదించుకుంటాయి. కాబట్టి, ఒక వేళ బీఆర్ఎస్ పార్టీ బీజేపీతో జతకడితే.. కారు పార్టీకి దూరం జరిగే అవసరత ఎంఐఎం పార్టీకి ఏర్పడుతుంది. ఈ తరుణంలోనే అసదుద్దీన్ ఒవైసీ ఈ కీలక ప్రశ్నలను లేవదీసినట్టు అర్థం అవుతున్నది. ఎంఐఎంతో సత్సంబంధాన్ని కొనసాగించుకోవాలనుకుంటే, మీడియాలో వస్తున్న విలీన వార్తలు అవాస్తవాలే అయితే బీఆర్ఎస్ ఇది వరకే ఎంఐఎం పార్టీకి స్పష్టత ఇచ్చి ఉండేది. కానీ, అసదుద్దీన్ ఒవైసీ ఏకంగా మీడియాలో ఈ అనుమానాలు లేవనెత్తడంతో ఈ రెండు పార్టీల మధ్య స్నేహపూర్వక అవగాహన ఎంతోకాలం కొనసాగేలా లేదని రాజకీయ పండితులు చెబుతున్నారు

స్థానిక ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే రుణమాఫీ డ్రామా

హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ డ్రామా చేస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు. రైతులకు ఇచ్చే భరోసా, బీమా వంటివి ఎగ్గొట్టి వాటి స్థానంలో రుణమాఫీ చేస్తున్నారని మండిపడ్డారు. రైతు రుణమాఫీ అమలు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పిందని ఆరోపించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏం సాధించారని సంబరాలు చేసుకుంటున్నారో చెప్పాలన్నారు. రబీ, ఖరీఫ్‌లో చెల్లించాల్సిన రైతు భరోసా సొమ్ము ఎగ్గొట్టినందుకా? రుణమాఫీలో కోత పెట్టి రైతులను మోసం చేసినందుకా? అని ఎద్దేవా చేశారు. పంట నష్టపరిహారం ఇవ్వకుండా అన్నదాతలను గోస పెట్టినందుకు సంబరాలు చేసుకుంటున్నారా? అని నిలదీశారు. గత ఎన్నికల్లో రూ.2 లక్షల్లోపు రుణాలు తీసుకున్న రైతులందరికీ రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, కొర్రీల మీద కొర్రీలు పెడుతూ కొద్దిమందికే రుణమాఫీ చేయడం దుర్మార్గమని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 39 లక్షల మంది రైతులు రుణమాఫీ కోసం ఎదురు చూస్తుంటే, వారిలో 11 లక్షల మందికి మాత్రమే రుణమాఫీని వర్తింపజేయడటం అన్యాయమని పేర్కొన్నారు. ఈ లెక్కన నూటికి 70 శాతం మంది రైతులకు రుణమాఫీ వర్తించకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమితి లెక్కల ప్రకారం రాష్ట్రంలో రైతులు తీసుకున్న రుణాల మొత్తం రూ.64 వేల కోట్లకు పైమాటేనని అన్నారు. అందులో 10వ వంతు మాత్రమే చెల్లించి సంబురాలు చేసుకోవడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. సంబురాలు చేసుకునేందుకు కాంగ్రెస్ సిద్ధపడటం సిగ్గు చేటని విమర్శించారు. తెలంగాణలో రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు భరోసా పేరుతో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రబీ, ఖరీఫ్ సీజన్లో రైతులకు, కౌలు రైతులకు రూ.15 వేలు, రైతు కూలీలకు రూ.12 వేలు ఎందుకు ఇవ్వలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా సదస్సుల పేరుతో జాప్యం చేస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తారా..? అని ప్రశ్నించారు.

వీధికుక్కల విజృంభణపై హైకోర్టు సీరియస్

హైదరాబాద్ : జవహర్ నగర్‌లో వీధికుక్కల దాడిలో చిన్నారి మృతి చెందిన ఘటనపై తెలంగాణ హైకోర్టు సీరియస్ అయ్యింది. కుక్కల దాడిని రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదంటూ అసహనం వ్యక్తం చేసింది. శునకాల బారి నుంచి పిల్లలను రక్షించేందుకు పరిష్కార మార్గాలను అన్వేషించాలని సూచించింది. వచ్చే వాయిదాకు పరిష్కార మార్గాలతో రావాలని సూచించింది. జీహెచ్ఎంసీ వ్యాప్తంగా 3.79 లక్షల వీధి కుక్కలు ఉన్నాయని వాదనల సందర్భంగా అడ్వకేట్ జనరల్ కోర్టుకు వెల్లడించారు. వాటన్నింటినీ సంరక్షణ కేంద్రాలకు తరలిం చడం సాధ్యం కాదన్నారు. రోడ్లపై వ్యర్థాల కారణంగా కుక్కల స్వైరవిహారం ఎక్కువైందని హైకోర్టు పేర్కొంది. వ్యర్థాలను నిర్మూలించి పరిసరాలను పరి శుభ్రంగా ఉంచాలని ఆదేశించింది. వీధి కుక్కలను నియంత్రించేందుకు స్టెరిలైజ్ చేస్తున్నట్లు ఎజి కోర్టుకు వెల్లడించారు. స్టెరిలైజ్ ద్వారా వీధి కుక్కల దాడులను ఎలా ఆపుతారని హైకో ర్టు ప్రశ్నించింది. కుక్కల దాడులను అరికట్టేందుకు ఆరు రాష్ట్రస్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లు ఎజి తెలిపారు. జంతు సంక్షేమ కమిటీలతో రాష్ట్రస్థాయి కమిటీలు సమన్వయం చేసుకొని పరిష్కారం చూపాలని హైకోర్టు సూచించింది.ఆ కుక్కలను షెల్టర్ హోమ్స్ కి తరలిస్తే సమస్య పరిష్కారం అవుతుందని అనిమల్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపు న్యాయవాది సూచించారు. ఇలాగే నాగపూర్ లో దాదాపు 90 వేల కుక్కలను షెల్టర్ హోమ్ లో పెట్టినట్టు హైకోర్టుకు ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీలతో యానిమల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు భేటీ అయి పరిష్కారం చూపాలని హైకోర్టు సూచించింది. అయితే ప్రభుత్వం దృష్టి ధనవంతులు నివ సించే ప్రాంతాలపై కాకుండా సామాన్యులు నివసించే మురికివాడలపైనే ఉండాలని ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ సమస్యను అధికారులు మానవీయ కోణంలో పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. అప్పటి కల్లా కుక్కల బారి నుంచి పిల్లలను రక్షించేందుకు మరిన్ని పరిష్కార మార్గాలతో రావాలని సూచించింది.

సిఎం రేవంత్ ఆదేశాలు

మరోవైపు కుక్కల దాడిలో బాలుడి మృతిపై సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను కలిచివేసిందన్నారు. భవిష్యత్తులో ఇటు వంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. పలుమార్లు ఇలాంటి సంఘటన లు జరుగుతున్నందున వీధి కుక్కల బెడదను అరికట్టడానికి అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను అప్రమత్తం చేశారు. వీధి కుక్కల బెడద ఉన్న ప్రాంతాల ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించడానికి కాల్ సెంటర్ లేదా టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేసి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశా లు జారీ చేశారు.

2025 డిసెంబర్ నాటికి పాలమూరు ప్రాజెక్టుల పూర్తి

హైదరాబాద్ : రాష్ట్రంలోని ప్రాజెక్టుల నిర్మాణాల వేగవంతానికి నీటి పారుదల శాఖా రూట్ మ్యాప్ రూపొందించుకుందని రాష్ట్ర నీటి పారుదల ,పౌర సరఫరాల శాఖామంత్రి యన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల మహబూబ్‌నగర్ పర్యటనలో భాగంగా ఇచ్చిన హామీ మేరకు 2025 డిసెంబర్ నాటికి ఆ జి ల్లాలో ప్రాజెక్టుల నిర్మాణాలు పూర్తి చేసేందుకు ప్రణాళికలు రూపొందించుకున్నట్లు ఆయన వెల్లడించారు. పాలమూరు రంగారెడ్డి తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న ప్రా జెక్ట్‌ల పురోగతి తో పాటు నిర్మించాల్సిన ప్రాజెక్టుల పై బుధవా రం జలసౌదలో నీటిపారుదల అధికారులతో మంత్రి ఉత్తమ్ సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో మం త్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కృష్ణా బేసిన్ పరిధిలోని పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్ట్ తో పాటు మహబూబ్‌నగర్ జిల్లాలోని కోయిల్ సాగర్,ఆర్ బి ఎల్ ఐ యస్,జే. ఎన్.ఎల్.ఐ .యస్,డిండి ఎల్‌ఐయస్,ఏ.యం.ఆర్ యస్ ఎల్ బి సి , నెట్టెంపాడు, భీమా,కల్వకుర్తి ఎల్ ఐ సి లతో పాటు గోదావరి బేసిన్ పరిధిలోని చిన్న కాళేశ్వరం, నిల్వాయి ప్రాజెక్ట్,పాలెం వాగు, మత్తడి వాగు,యస్.ఆర్‌యస్.పి ఫేస్2,చనాకా కోరాట, లోయర్ పెన్ గంగా, దేవాదుల ,మోదీ కుంటవాగు,యస్. వై. పి జే సి ఆర్ డి ఎల్ ఐ యస్, సీతారామ ఎల్ ఐ యస్ లపై స మగ్రమైన సమీక్ష నిర్వహించినట్లు ఆయన తెలిపారు. వీటిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మహబూబ్ నగర్ జిల్లాలో ని ప్రాజెక్ట్ లతో పాటు గోదావరి బేసిన్ పరిధిలోని చిన్న కాళేశ్వరం, మోదీకుంట,లోయర్ పెన్ గంగా, చనాక కోరాట, శ్రీ పాద ఎల్లంపల్లి,జేసిఆర్‌డిఎల్‌యస్ తదితరాలు పూర్తి చే సేందుకు 8,000 కోట్ల పైచిలుకు ఖర్చు అవుతుందన్న అంచనాకు అధికారులు వచ్చారన్నారు.మేడిగడ్డ బ్యారేజికి సంబంధించి నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇచ్చిన మధ్యంతర నివేదికలను కూడా సమీక్షించామని మంత్రి వెల్లడించారు. ఈ నెల 20న ఢిల్లీలో ఇందుకు సంబంధించిన సమావేశం ఉందన్నారు.ఈ సమావేశానికి తనతోపాటుగా నీటిపారుదల శాఖ ఉన్నత స్థాయి అధికారులు కూడా పాల్గొంటారని తెలిపారు.

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర
విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక

ఎన్సాన్‌పల్లి లో ఘనంగా రేవంత్ రెడ్డికి పాలాభిషేకం

అక్షర విజేత సిద్దిపేట సిద్దిపేట్ అర్బన్ ఓ.బి.సి సేల్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డికిపాలాభిషేకం పాల్గొన్న ఓబీసీ సెల్ అధ్యక్షుడు మిద్దె ప్రసాద్, జెనరల్ సెక్రెటరీ బొలుగం నవీన్ గౌడ్, గ్రామ అధ్యక్షుడు కట్కూరి సత్యనారాయణ ,మానవ హక్కుల సంఘము అర్బన్ అధ్యక్షుడు ఇన్యాలపు హరికృష్ణ తదితరులు...... రైతు రుణమాఫీ పథకంలో భాగంగా గురువారం అర్బన్ మండల్ ఓబీసీ ఆధ్వర్యంలో ఎన్సాన్‌పల్లి గ్రామంలో రైతుల సమక్షంలో సి.ఎం రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఓ.బి.సి అర్బన్ మండల్ జనరల్ సెక్రెటేరి బోలాగం నవీన్ గౌడ్ మాట్లాడుతూ రెత్తు ఖాతాల్లో రూ. 1 లక్ష వరకు జమ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు పూర్తి చేసింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు రూ.2 లక్షలలోపు రుణాలను మాఫీ చేసేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధమైంది. ఆగస్టు 15 కల్లా రుణమాఫీ చేసి తీరతామని సీఎం ఇప్పటికే ప్రకటించారు అని అలాగే ఇందుకోసం మొత్తంగా రూ.31 వేల కోట్లు అవసరం అయింది అని, మంత్రివర్గ ఆమోదంతో మాఫీ అమలు మార్గదర్శకా లను ప్రభుత్వం ఇప్పటికే జారీ చేయగా కలెక్టర్ల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మరింత స్పష్టతనిచ్చారు. లక్ష రూపాయల్లోపు రుణాలను ఈనెల 18న మాఫీ చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు అని తెలిపారు....

అలాగే గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడుతూ ఇప్పటికే బడ్జెట్ విడుదలకు సైతం ఉత్తర్వులిచ్చినట్లు సమాచారం. రెండు లక్షల రూపాయల రుణమాఫీకి మొత్తం రూ.31వేల కోట్లు అవసరం అవుతుంది అని అందులో లక్ష 18వ తేదీ సాయంత్రంలోగా రైతుల ఖాతాల్లో నగదు జమ కానుండటంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తారు అని తెలిపారు. ఈకార్యక్రమంలో అర్బన్ మండల్ ఓ.బి.సి సెల్ అధ్యక్షుడు మిద్దె ప్రసాద్ గౌడ్ , ఓ.బి.సి అర్బన్ సెక్రటరీ బోలుగం నవీన్ గౌడ్, ఎన్సాన్‌పల్లి గ్రామ అధ్యక్షుడు కట్కూరి సత్యనారాయణ, గ్రామ కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు నాగి నర్సయ్య, కొలిమి నారా యణ,రాజశేఖర్ రెడ్డి,ఇన్యాలపు హరికృష్ణ,ఇన్యాలపు శ్రీకాంత్ పాల్గొన్నారు....

రైతన్నలకు ఏకకాల ఋణమాఫీ పండుగ

చారకొండ మండలంలో రైతులు సంబరాలు

ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేసిన మండల రైతులు

ఎమ్మెల్యే వంశీకృష్ణ,రాగూర్ బాలాజీ సింగ్

అక్షరవిజేత,చారకొండ:కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతన్నలకు పెద్ద పండుగ రైతు ఋణమాఫీ అని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో సోనియాగాంధీ, రాహుల్ గాంధీ,రాష్ట్రముఖ్యమంత్రి నల్లమల్ల ముద్దుబిడ్డ ఎనుముల రేవంత్ రెడ్డి రైతులకు 2 లక్షల ఋణమాఫీ ఏకకాలంలో చేస్తానని మాట ఇచ్చి ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రైతులకు ఋణమాఫీకి శ్రీకారం చుట్టారు.గురువారం చారకొండ మండల కేంద్రంలో2లక్షలఋణమాఫీ సందర్భంగా ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం,రైతుల కృతజ్ఞత సభ కు అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ,మాజీ జడ్పీ వైస్ చైర్మన్ రాగూర్ బాలాజీ సింగ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మండలంలో తిమ్మాయిపల్లి,తురకలపల్లి అప్పారెడ్డిపల్లి,గోకారం తో పాటు జూపల్లిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటయ్య యాదవ్ ఆధ్వర్యంలో రైతు సంబరాలు నిర్వహించారు,చంద్రాయన్ పల్లి లో మాజీ వైస్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాధగోని సాంబయ్య గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.మండలంలో పాలాభిషేకం అనంతరం

ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు రుణమాఫీ గత కాంగ్రెస్ ప్రభుత్వం రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉన్నప్పుడు రైతులకు ఏకకాలంలో లక్ష ఋణమాఫీ చేసి రైతులను ఆదుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని,బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు ఋణమాఫీ చేస్తానని చెప్పి 25-30 వేల వరకు రైతుల పేర్ల బ్యాంకు ఖాతాలో జమ చేస్తే అట్టి పైసలు మిత్తిలకే సరిపోలేదని,ఇంకా అధిక మొత్తంలో రైతులు అప్పులపాలయ్యారని అన్నారు. అదే కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ వరంగల్ డిక్లరేషన్ సభలో ఏదైతే రైతులకు రెండు లక్షల ఋణమాఫీ చేస్తానని ప్రకటన చేశాడు. ఇచ్చిన మాట,తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మన ముఖ్యమంత్రి మన ప్రాంతవాసి నల్ల మల్ల ముద్దు బిడ్డ రేవంత్ రెడ్డి రైతు బాంధవుడు రైతు కష్టాలు తెలిసినవాడు కాబట్టి ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో 2 లక్షల ఋణమాఫీ కి శ్రీకారం చుట్టారు.అదేవిధంగా మొదటి విడతగా గురువారం 18 జూలై లక్ష రూపాయల వరకు మాఫీ చేసి రైతుల పక్షాన నిలబడ్డారు.1 లక్ష నుండి ల 1 లక్ష 50 వేల వరకు రెండవ విడతగా,1,లక్ష50 వేల నుండి 2 లక్షల వరకు ఆగస్టు 15 వరకు ఋణమాఫీ ఏకకాలంలో నేరుగా రైతుల ఖాతాలో జమ చేసి దొడ్డి దారిన చేరకుండా

రైతులకే అందే విధంగా ప్రణాళిక సిద్ధం చేశారు.అనివార్య కారణాల వల్ల కొందరికి రైతు ఋణమాఫీ కాక పోతే,బ్యాంకర్లు ఇబ్బంది పెడితే మండల రైతులు తమ దృష్టికి తీసుకురావాలని ఏలాంటి ఆందోళనకు గురి కావద్దని,సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరిస్తామని రైతులకు హామీ ఇచ్చారు.వర్షాకాలం కారణంగా రైతులు వర్షాలు కురవక,భూమిలో గ్రౌండ్ వాటర్ లెక్క ఇబ్బంది పడుతున్నారని,కనుక రైతులు సమస్యను దృష్టిలో ఉంచుకొని డిఎల్ఐ కాలువ త్వరగా నిర్మించి,గోకారం చెరువును పూర్తి చేసి చారకొండ చెరువులో ఖజానా చేయాలని పిఎసిఎస్ చైర్మన్ గురువయ్య గౌడ్ నా దృష్టికి తీసుకొచ్చారు.రైతుల పక్షణ రైతులు మేలుకోరే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం కనుక కల్వకుర్తి శాసనసభ్యులు నారాయణరెడ్డి,పార్లమెంట్ సభ్యులు మల్లు రవితో కలిసి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సమస్యను ఆరు నెలల్లో అమలు చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు.చారకొండ మండలంలో మండల కార్యాలయలు లేక ప్రవేట్ భవనాల్లో పరిపాలన సాగిస్తున్నారు అందుకు మండలంలో కాంప్లెక్స్ భవనం,ఇందిరమ్మ ఇళ్ల కొరకు,మినీ స్టేడియం కొరకు దాదాపు 20ఎకరాల భూమికావలిసిందని అందుకు ప్రణాళిక సిద్ధం చేస్తామని మండల ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలరాం గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్ గౌడ్, చారకొండ మండలం మాజీ సర్పంచ్ కాంగ్రెస్ నాయకులు గుండె విజేందర్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ గురువయ్య గౌడ్,మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్,భీముడు,శంకర్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజలు,రైతులు పాల్గొన్నారు.

పూడూర్ ఈశ్వర్ ని పరామర్శించిన సరితమ్మ...

అక్షర విజేత గద్వాల్గద్వాల మండలం పూడూర్ గ్రామ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పూడూర్ ఈశ్వర్ గుండె కు శాస్త్ర చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మాజీ జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ కర్నూలు లోని ప్రవేటు ఆసుపత్రిలో పరామర్శించారు.వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, నాగేంద్ర యాదవ్,కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి,భాస్కర్ యాదవ్,కృష్ణమూర్తి,కుర్వ శ్రీనివాసులు, బిల్డర్ రామకృష్ణ తదితరులు ఉన్నారు

రైతు రుణమాఫీని హర్షిస్తూ ఈరోజు నియోజకవర్గ వ్యాప్తంగా ర్యాలీలు

అక్షర విజేత నేలకొండపల్లి పాలేరు : ఈ నెల 18వ తేదీన అనగా గురువారం నుండి రైతులకు లక్ష రూపాయల లోపు రుణమాఫీని హర్షిస్తూ పాలేరు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న నాలుగు మండలాల్లో మధ్యాహ్నం 2 గంటల నుండి ట్రాక్టర్ ర్యాలీలకు పిలుపునిచ్చినట్టు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. నేలకొండపల్లి మండలంలో సత్యసాయిబాబా ఆలయం నుండి నేలకొండపల్లి మార్కెట్ యాడ్ వద్ద గల రైతు వేదిక వరకు, కూసుమంచి మండలంలో పాలేరు నుండి కూసుమంచి రైతు వేదిక వరకు, ఖమ్మం రూరల్ మండలంలో మద్దులపల్లి నుంచి పొన్నెకల్ రైతు వేదిక వరకు, తిరుమలాయపాలెం మండలంలో పిండిప్రోలు నుండి దమ్మాయిగూడెం రైతు వేదిక వరకు ట్రాక్టర్ ర్యాలీని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ర్యాలీ అనంతరం సాయంత్రం 4 గంటలకు ఆయా రైతు వేదికల వద్ద ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ లో లబ్ధిదారులు, రైతులు పాల్గొంటారన్నారు. ఈ కాన్ఫరెన్స్ లో హైదరాబాద్ నుంచి సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని రుణమాఫీని లాంఛనంగా ప్రారంభించి నేరుగా లబ్ధిదారులు, రైతులతో ప్రసంగిస్తారని తెలిపారు. కావున నాలుగు మండలాలకు చెందిన రుణమాఫీ లబ్ధిదారులు, రైతులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని దయాకర్ రెడ్డి కోరారు.

పటిష్టమైన బందోబస్తు

Best Wishes to the Students for the Exams
We are at the Service of Students to Help them Reach Examination Centres

మధ్య డీఎస్సీ పరీక్షలు

అక్షర విజేత సిద్దిపేటడీఎస్సీ పరీక్షలు గురువారం రోజు నుండి మొదలైనందున సిద్దిపేట పట్టణంలో ఉన్న రెండు సెంటర్ల ఇందూర్ ఇంజనీరింగ్ కాలేజ్ పొన్నాల గ్రామ శివారు, సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలో వెరిటాస్ వెరీ చూస్ కంప్యూటర్ కేంద్రం వద్ద పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్ ఆదేశానుసారం పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. పరీక్ష రాయడానికి వచ్చిన ప్రతి వ్యక్తిని డిఎఫ్ఎండి డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్ ద్వారా పూర్తిగా తనిఖీ చేసి పరీక్షా కేంద్రంలోకి పంపించడం జరుగుతుంది త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ మరియు పోలీస్ సిబ్బంది రెండు సెంటర్ల వద్ద బందోబస్తు నిర్వహించడం జరుగుతుంది.

డీఎస్సీ పరీక్ష కేంద్రాలను సందర్శించిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ,

అక్షర విజేత సిద్దిపేటసిద్దిపేట పట్టణంలో ఉన్న డీఎస్సీ పరీక్ష కేంద్రాలను సందర్శించి క్షేత్రస్థాయిలో పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్ మేడమ్ గారు, ఈ కార్యక్రమంలో బందోబస్తు నిర్వహిస్తున్న అధికారులకు సిబ్బందికి పటిష్టమైన బందోబస్తు గురించి తగు సూచనలు సలహాలు చేశారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏసీపి మధు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, మరియు పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

కాంగ్రెస్ కార్యకర్తను పరామర్శించిన ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం నాగేష్ షేట్కార్

అక్షర విజేత, నారాయణఖేడ్:నారాయణఖేడ్ నియోజికవర్గం నాగల్గిద్దా మండల్ ఎస్గి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ చెందిన నాయకులు అబ్దుల్ రహీమ్ సోదరుడు తయాబ్ లపై గ్రామానికి చెందిన గుర్తు తెలియని వ్యక్తులు తీవ్ర దాడి చేయడం జరిగింది విషయం తెలుసుకొన్న ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ షేట్కార్, పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్ ఖేడ్ ప్రభుత్వం ఆసుపత్రి వెళ్లి చికిత్స పోదుతున్న రహీమ్, తయాబ్ పరామర్శించి డాక్టర్ తో మాట్లాడి మెరుగైన వైద్యం అందివ్వాలని తెలిపారు. ఖేడ్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహిర్ అలీ,నారాయణఖేడ్ నియోజికవర్గం బీసీ సెల్ అధ్యక్షులు సాయిలు పటేల్,మోహినోదిన,శంకర్, గౌస్ చిస్తి, డ్యానియల్, పండరి తదితరులు ఉన్నారు.

రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం.

అక్షర విజేత సిద్దిపేటఅల్లిపూర్ గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మరియు మీసం నాగరాజు నాయకత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహచర మంత్రుల చిత్రపటానికి పాలాభిషేకం చేయటం జరిగింది, ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నాము.. ఈ కార్యక్రమంలో అల్లిపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మీసం రాజు యాదవ్ ఉపాధ్యక్షులు మహంకాళి యాదగిరి మండల అధ్యక్షుడు మీసం మహేందర్ ఉపాధ్యక్షులు సంద బోయిన పరుశు రాములు రాజిరెడ్డి బాబు సీనియర్ నాయకులు కోడల నాగరాజు కుమారస్వామి నమూన్ల వినోద్ ఈరుమల ముత్యం తోట్లే రాజయ్య ఉడుత ఎల్లయ్య నునుగొప్పుల లచ్చయ్య మహంకాళి మల్లేశం నాగరాజు నరేష్ నాగరాజు యూత్ అధ్యక్షుడు లింగంపల్లి మహేందర్ లింగారెడ్డి సుమన్ దాగల భూమయ్య కుంభాల మల్లేశం గడ్డమీది సంజీవ్ మరియు గ్రామ రైతులు , ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట పట్టణంలో డీఎస్సీ పరీక్షలు జరుగు 2 కేంద్రాల వద్ద 163బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ అమలు

అక్షర విజేత సిద్దిపేట సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ ఐపిఎస్ అడిషనల్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ తేదీ: 18-07-నెల నుండి 05-08-నెల వరకు డీఎస్సీ పరీక్షలు సిద్దిపేట పట్టణం రెండు పరీక్ష కేంద్రాలు. ఇందూర్ ఇంజనీరింగ్ కాలేజ్ పొన్నాల గ్రామ శివారు. వెరిటస్ %డ% వర్చస్ ఇంజనీరింగ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, నియర్ ఆర్టీవో ఆఫీస్ కరీంనగర్ రోడ్డు సిద్దిపేట. వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ విదించనైనది, తేది 18-07నెల నుండి 05-08-నెల వరకు ఉదయం 06:00 నుండి సాయంత్రం 6:00 గం: వరకు అమల్లో ఉంటుంది. మరియు పరీక్షలు జరుగు సమయంలో సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్ మూసి వేయాలని, మరియు పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దని, పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీసు అధికారులు మరియు సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉంటారని పోలీస్ అధికారులు పరిక్ష సమయంలో పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు,పరిక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. డీఎస్సీ పరీక్షలు రాసే అభ్యర్థులు సరియైన సమయానికి పరీక్ష కేంద్రానికి చేరుకొని మానసికంగా ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని కమిషనర్ సూచించారు.

కాంగ్రెస్ ప్రజా పాలన అభివృద్ధిలో ముందడుగు

గ్రామపంచాయతీ భవనాలకు శంకుస్థాపన

ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

అక్షరవిజేత,చారకొండ:చారకొండ మండలం మర్రిపల్లి,తిమ్మాయిపల్లి గ్రామాలలోగురువారం అచ్చంపేటశాసనసభ్యులు డిసిసి అధ్యక్షులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్ గ్రామపంచాయతీ భవనాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధికినాందిపలుకుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ప్రజలు మేలుకోరే ప్రభుత్వం అని,ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం తూచా తప్పకుండా హామీలను నెరవేరుస్తు ప్రజల పక్షాన ఉన్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సందర్భంగా తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కేసి పమీల,మర్రిపల్లి ప్రత్యేక అధికారి ఏవో చిన్న హుస్సేన్,పి ఆర్ ఏ ఈ మౌనిక,పిఎసిహెచ్ చైర్మన్ జెల్ల గురువయ్య గౌడ్,కాంగ్రెస్ మండల అధ్యక్షులు జమ్మి కింది బలరాం గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండె విజేందర్ గౌడ్, మర్రిపల్లి మాజీ సర్పంచ్ ఆంగోత్ నరేష్ నాయక్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండె వెంకట్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు జూపల్లి వెంకటయ్య యదవ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ మహేందర్,మాజీ ఎంపీటీసీ లక్ష్మణ్, భీముడునాయక్,మండలనాయకులు,అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

1 లక్ష రైతు రుణమాఫీ పట్ల హర్షం వ్యక్తం చేసిన - ధరూర్ మండల సరితమ్మ దళం.

సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటాన్నికి క్షీరాభిషేకం చేసిన - కాంగ్రెస్ పార్టీ నాయకులు

అక్షర విజేత ధరూర్తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటాన్నికి మాజీ జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య ఆదేశానుసారం ధరూర్ మండల కేంద్రంలోని వైఎస్ఆర్ చౌరస్తా నందు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులతో కలిసి సిఎం రేవంతన్న కు క్షీరాభిషేకం చేసి స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు... అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల పరిపాలనలో రైతులకు ఇచ్చిన హామీ లను నెరవేర్చలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పిన విధంగానే మొదటి విడతగా 1 లక్ష లోపు రుణమాఫీ కి శ్రీకారం చుట్టారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ సీసాలు వెంకట్ రెడ్డి,జాంపల్లి పద్మ వెంకటేశ్వర రెడ్డి, డి. ఆర్.శ్రీధర్,ధరూర్ కుర్వ శ్రీను, సత్యనారాయణ,జంగిలప్ప,కపత్రల వెంకట్రాములు,రాజారెడ్డి, పర్చర్ల ఆంజనేయులు,తోట రాముడు,ఓబులోనిపల్లి పరుశరాముడు,సవారన్న,ధర్మారావు,నర్సిరెడ్డి, రేవులపల్లి అంజిరెడ్డి, నాగేంద్రం,ఆంజి, కరెప్ప,రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రూణమాఫీ ప్రక్రియ

అక్షర విజేత సిద్దిపేటగురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లాలో గల వివిద బ్యాంకు అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 53, 128 రైతుల ఖాతాల్లో 1లక్షరూపాయల రూణ మాఫీ అవుతుందని తెలిపారు. ఈ రుణమాఫీ 2018 డిసెంబర్ నుండి 9 తారీకు-12నెల-2023 మద్య కాలంలో తీసుకున్న రైతులకు మాత్రమే వర్తిస్తుంది. రైతులు గాబారా పడకుండా ప్రతి మండల కేంద్రాలలో గ్రీవెన్స్ రిడ్రెసల్ సెంటర్ ఏర్పాటు చెస్తున్నట్లు అందులో ఏఓ, ఏఈఓ లు సెంటర్ లలో ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం వివరాలను అందిస్తారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం రేషన్ కార్డు కుటుంబంలో ఉన్న సభ్యుల గుర్తింపు కోరకు మాత్రమే. కాని రేషన్ కార్డు లేని ఈ రుణమాఫీ కి అర్హులైన రైతుల పాస్ బుక్ ఆధారంగా క్షేత్ర స్థాయిలో పరిశీలించి వారి వివరాలను సేకరించాలని వ్యవసాయ శాఖ అధికారులకు తెలిపారు. గురువారం రోజు సాయంత్రం మొదలుకుని రోజు వారిగా బ్యాంకు లో రూణాలు మాఫీ అయున వివరాలను సేకరించి తనకు అందివ్వాలని ఎల్డిఎం కి తెలిపారు. బ్యాంకు ల వద్ద రైతులు ఆందోళనకు గురికాకుండా క్రమశిక్షణ పాటించడం కోసం పోలిస్ బందోబస్తు మరియు పోలిస్ పికెటింగ్ ఏర్పాటు చెయ్యాలి. రైతులు సమ్యయనం పాటించీ ప్రతి బ్యాంకు అధికారులను కలిసి క్రాప్ లోన్ రిన్వెల్ చేసుకునేందుకు బ్యాంకు అధికారులకు సహకరించాలని సూచించారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు బ్యాంకు అధికారులకు సహకారం అందించాలని, ఎలాంటి సమస్యలు ఎదురైన జిల్లా అగ్రికల్చర్ అధికారి, ఎల్డీఎం అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అందరూ అధికారుల సమన్వయం పాటించి లక్ష రైతు రుణమాఫీ ప్రక్రియను యవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఎల్డిఎం హరిబాబు, డిఎఓ మహేష్, యుబిఐ, ఎపిజీవిబి ఆర్ ఎంలు వికాస్ ఉదయ్ కిరణ్, మెదక్ డిసిసిబి డిజిఎం విశ్వేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

రైతుల 2లక్ష రుణమాఫీ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ..గద్వాల నియోజక వర్గం కె టి దొడ్డి మండల కేంద్రము లో.సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటాన్నికి పాలాభిషేకం చేస్తూ రైతన్నల సంబరాలు.

అక్షర విజేత కె టి దొడ్డిరైతున్నల కోసం రుణమాఫీ ఇచ్చి మాట నిలబెట్టుకున్న ప్రజా ప్రభుత్వంరైతు బాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి ఆనంద్ గౌడ్ కె టి దొడ్డి మండల కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి గుంతబాయ్ శ్రీను కె టి దొడ్డి మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలో రైతుల 2లక్ష రుణమాఫీ చేసి ఇచ్చిన మాటలో మొదటి విడతగా 1లక్ష లోపు రుణమాఫీ చేస్తూ మాట నిలబెట్టుకున్న సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ... సిఎం రేవంత్ రెడ్డిచిత్రపటాన్నికి గురువారం నాడు కె టి దొడ్డి మండల కేంద్రము లో కాంగ్రెస్ పార్టీ పెద్దలు సీనియర్ నాయకులతో కలిసి సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటాన్నికి పాలాభిషేకం చేసి సంబరాలను అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కె టి దొడ్డి మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ..రైతు రాజు రైతన్నలందరూ బాగుంటేనే మనందరం బాగుంటామన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని సోనియాగాంధీ ఆశీస్సులతో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఆగష్టు 15 నాటికీ రైతులకు రుణమాఫీ చేస్తామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల పరిపాలనలో రైతులకు ఇచ్చిన హామీ లను నెరవేర్చలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పిన విధంగానే మొదటి విడతగా 1 లక్ష లోపు రుణమాఫీ కి శ్రీకారం చుట్టారని హర్షం వ్యక్తం చేశారు.సీఎం రేవంత్ రెడ్డి గారికీ కె టి దొడ్డి మండల ప్రజల తరపున రైతాంగం తరపున వారికీ ఆనంద్ గౌడ్ గారు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేషాద్రి, సిద్ధన్ గౌడ, కె.జనార్ధన్ రాఘువేంద్ర,బ్యాంక్ మల్లేష్, రాజు,హనుమంతు, కల్లు తిమ్మప్ప,శక్రు నాయక్, నరేష్, నరసింహులు ప్రజా ప్రతినిధులు,మాజీ సర్పంచ్లు కాంగ్రెస్ పార్టీ పెద్దలు సీనియర్ నాయకులు కార్యకర్తలు మరియు యూత్ సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

నూతన చట్టాల గురించి అవగాహన కార్యక్రమం

అక్షర విజేత సిద్దిపేట
చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావియ్యకూడదు.ఏకాగ్రతతో విద్యను అభ్యసించాలి.తల్లిదండ్రులను విద్యను నేర్పిన గురువులను జీవితంలో ఎప్పుడూ మర్చిపోవద్దు.సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి.అపరిచిత వ్యక్తుల వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి.గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దు.తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని ఇష్టపడి చదువుకోవాలి.నూతన చట్టాలు మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగింది.గంజాయి ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు.చిన్నకోడూరు జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు , సీసీ కెమెరాలు, ఈవిటీజింగ్ సైబర్ నేరాల గురించి, నూతన చట్టాల గురించి అవగాహన కల్పించిన సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, సిద్దిపేట షీటీమ్ బృందం. ఈ కార్యక్రమంలో సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను మాట్లాడుతూలి కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా గురువారం రోజు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.

షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, సైబర్ నేరాల గురించి, ఫోక్సో చట్టాలు మరియు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి. గతంలో జరిగిన నేరాల గురించి నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి. భరోసా సెంటర్లో ఫోక్సో కేసులలో 18 సంవత్సరాలు లోపు ఉన్న బాలికలకు అందిస్తున్న సేవల గురించి. మహిళలు గృహహింసకు వరకట్నం గురించి శారీరకంగా మానసికంగా హింసించే తదితర అంశాల గురించి స్నేహిత మహిళా సెంటర్లో నిర్వహించే కౌన్సిలింగ్ గురించి వివరించారు. విద్యార్థులు యొక్క గోల్ గురించి. అపరిచిత వ్యక్తులతో ఎలా ప్రవర్తించాలని అంశాల గురించి. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, మరియు తదితర అంశాల గురించి మరియు చట్టాల గురించి విద్యార్థినిలకు వివరించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థి దశ చాలా కీలకమని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించి క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలని సూచించారు. జులై 1 నుండి అమలవుతున్న నూతన చట్టాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. మరియు ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ లక్ష్మయ్య, అధ్యాపకులు సిద్దిపేట షీటీమ్ బృందం కిషన్, ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుళు మమత, వీణకుమారి, కానిస్టేబుళ్లు ప్రవీణ్, లక్ష్మీనారాయణ.తదితరులు పాల్గొన్నారు.

SCHOOL COMPLEX
Network: 18 Jul 2024 12:49:34 GMT+05
Local: 18 Jul 2024 12:49:34 GMT+05
18°9'41.4"N 78°53'44.88
Chinna Ko
Telang
SIDDIPET POLICE COMMISSIONERATE

జనసేన పార్టీ ఇంచార్జ్ చందు నాయక్ ఘనంగా పుట్టినరోజు వేడుకలు

అక్షరవిజేత, దేవరకొండ దేవరకొండ నియోజక వర్గంలో జనసేన పార్టీ సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొర్ర చందు నాయక్ ఘనంగా పుట్టినరోజు స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్విటి నక్క వెంకటేష్ యాదయ్య మల్లేష్ లాయర్లు వృధా ఆశ్రమం అధ్యక్షురాలు సంధ్య రెడ్డి ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు వృధా ఆశ్రమంలో జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ మా ఇంట్లో మా అమ్మ నాన్న నా ఫ్యామిలీ తర్వాత మొదటిగా వృధా ఆశ్రమం లో వెళ్లి అక్కడ ఉండే అమ్మల ఆశీర్వాదం తీసుకొని వాళ్ళ ఆధ్వర్యంలో ఘనంగా పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నందుకు ఎంత సంతోషంగా ఉంది నా వంతుగా అమ్మలకు దుప్పట్లు పండ్లు మంచి భోజనం కల్పిస్తూ వాళ్ల దీవెనలు పొందినందుకు ఎంతో సంతోషంగా ఉంది అని అన్నారు ప్రతి పుట్టినరోజు ఇక్కడ అమ్మ వాళ్ళ దగ్గరనే జరుపుకుంటానని అన్నారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు శివ ఎల్లేష్ తదితరులు జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు

భావితరాలకు సమతుల్య వాతావరణాన్ని అందించాలి

జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దీపక్ తివారి

అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-భావితరాలకు సహజవాయువుతో కూడిన సమతుల్య వాతావరణాన్ని అందించాలని, ఈ క్రమంలో ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దీపక్ తివారి అన్నారు. గురువారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో గల వార్డు నం.29 పెట్రోల్ పంపు ఏరియాలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆదిలాబాద్ శాసన మండలి సభ్యులు దండే విఠల్, సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు, మున్సిపల్ కమిషనర్ ఎస్. అంజయ్య, చైర్ పర్సన్ షాహిద్ సుల్తానా లతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని, భావితరాలకు స్వచ్ఛమైన ప్రాణవాయువును అందించేందుకు కృషి చేయాలని అన్నారుఈ కార్యక్రమంలో వార్డుల కౌన్సిలర్లు, అటవీ శాఖ, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు:ఫీల్డ్ ఆఫీసర్ వెంకట్

అక్షరవిజేత కోదాడమెగా ఆయిల్ ఫామ్ సాగు చేపట్టి రైతులు అధిక లాభాలు సాధించాలని కోదాడ డివిజన్ ఫీల్డ్ ఆఫీసర్ వెంకట్ అన్నారు.మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా అనంతగిరి మండల పరిధిలోని లక్కవరం గ్రామ శివారులోని ఎస్.కె నాజర్ సుమారు 10ఎకరాల 20కుంటలు వ్యవసాయ భూమిలో గురువారం ఆయన ఆయిల్ ఫామ్ మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటిన నాలుగో సంవత్సరం నుంచి దిగుబడి ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు.అదనపు ఆదాయాన్ని పొందేందుకు అంతర పంటలుగా కోకో పంట,నాటు కోళ్ళ,సీడ్ ఫామ్,కూరగాయలు,బంతి,మిర్చి,కందులు,పత్తి,పెసర,వేరుశనగ,బొప్పాయి రకరకాల పంటలు సాగు చేసుకోవచ్చని సూచించారు.పశుగ్రాసం పెంచుకొని పాడి గేదెలు,గొర్రెలు,మేకలు పెంపకం చేపట్టాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఆయిల్ ఫామ్ రైతులకు బిందు సేద్యం రాయితీపై లభిస్తుందని బ్యాంకు రుణాలు అందిస్తామని,ఎరువులు,అంతర్ పంటల యజమాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక ఎకరాకు సంవత్సరానికి రూ.4,200 చొప్పున 4 సంవత్సరాలు రాయితీ ఇస్తుంది.మొదటి నాలుగు సంవత్సరాలు రైతులకు రాష్ట్ర ప్రభుత్వమే ప్రోత్సాహకం అందజేస్తుందని తెలిపారు.పంటకు 3వ సంవత్సరం పూర్తి అయిన తర్వాత రైతులకు 4వ సంవత్సరంలో ఎకరాకు రూ.60 వేల ఆదాయం,5వ సంవత్సరంలో రూ.ఒక లక్ష ఆదాయం,ఆ తర్వాత సంవత్సరం నుంచి ఎకరాకు నికరంగా లక్షన్నర ఆదాయం వస్తుందని,90% సబ్సిడీతో డ్రిప్పు లభిస్తుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.ఆసక్తి గల రైతులు ఫీల్డ్ ఆఫీసర్ వెంకటేష్ 8187897058ను సంప్రదించగలరని వారు పేర్కొన్నారు.ఇట్టి పంటకు కూలి ఖర్చులు తక్కువ,కోతుల బెడద ఉండదని వారు తెలిపారు.ఆయిల్ ఫామ్ పంటను ప్రభుత్వం నిర్ణయించిన ధరకు,ప్రభుత్వం కేటాయించిన కంపెనీ వారే విక్రయిస్తారని వారు పేర్కొన్నారు.అనంతరం రైతులకు రైతు డైరీ ని అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కోదాడ డివిజన్ ఉద్యానవన అధికారి రవి నాయక్,కోదాడ డివిజన్ పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ అధికారి వెంకటేష్,మండల ఫీల్డ్ అసిస్టెంట్ మట్టపల్లి నరేష్,గ్రామ పెద్దలు బుర్రా పుల్లారెడ్డి,బుర్రా నరసింహారెడ్డి,కబీర్ సాహెబ్,బాబు నాయక్,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

30-09-2024
తెలంగాణ

విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

గంజాయి వద్దు ఆరోగ్యం వద్దు

విద్యార్థులచే మత్తు పానీయాలు సేవించమని ప్రమాణం

ఎక్సైజ్ సీఐ అశోక్ కుమార్

అక్షర విజేత,చొప్పదండి:చొప్పదండి పట్టణంలోని విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటే మంచి భవిష్యత్తు సిద్ధిస్తుందని కరీంనగర్ రూరల్ ఎక్సైజ్ సీఐ ఏ అశోక్ కుమార్ అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని హరి కిషన్ ఇప్పనపల్లి బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన గంజాయి వద్దు ఆరోగ్యం ముద్దు అనే అంశంపై విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు విద్యార్థి దశలో చెడు అలవాట్లు ఉండడం వలన వారి జీవితంలో ఎన్నో సంఘటనలు చోటుచేసుకుని జైలు పాలు అవుతున్నారని అన్నారు గంజాయి మత్తు పదార్థాలను తీసుకోవడం వలన వారి ఆరోగ్యం నశించిపోతుందని అన్నారు దాని వలన అనారోగ్య సమస్యలు ఉత్పన్నం అవుతాయని తెలిపారు మత్తు పదార్థాలను సేవించి పట్టుబడిన వారికి ఆరు నెలల నుండి 20 సంవత్సరాల వరకు జైలు శిక్ష విధిస్తారని విద్యార్థులకు వివరించారు ప్రతి విద్యార్థి సన్మార్గంలో ప్రయాణించి తల్లిదండ్రులకు చదువు చెప్పిన గురువులకు కీర్తిని గడించి పెట్టాలని సూచించారు యువకులు చెడు వ్యసనాలకు బానిసై వారి బతుకును నాశనం చేసుకోవద్దని సూచించారు యువత ఏదో ఒక పనిలో నిమగ్నమై ఆర్థిక స్వావలంబనలోవిజయాన్ని సాధించుకోవాలని సూచించారు విద్యార్థులు నిర్దిష్ట ప్రణాళికను ఏర్పాటు చేసుకొని విద్యారంగంలో రాణించాలని సూచించారు ఈ సందర్భంగా విద్యార్థులతో మత్తు పానీయాలను సేవించమని ప్రమాణం చేయించారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై లక్ష్మణ్ హెడ్ కానిస్టేబుల్ భూమయ్య కానిస్టేబుళ్లు అశోక్ అనిల్ స్వప్న పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు

రైతు రుణమాఫీ అమలుకు పకడ్బందీ చర్యలు: జిల్లా కలెక్టర్

అక్షర విజయ్ గద్వాల్జోగులాంబ గద్వాల జిల్లా గురువారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ శాఖ, సహకార శాఖ, లీడ్ బ్యాంక్ మేనేజర్ లతో కలిసి రైతు రుణమాఫీ పథకం కార్యక్రమంపై తీసుకోవలసిన చర్యలుపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ మాట్లాడుతూ, ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే రైతు రుణమాఫీ కార్యక్రమం జిల్లాలో పకడ్బందీగా నిర్వహించెందేంకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని ఆయన తెలిపారు. జిల్లాలో 27 వేల 398 మంది రైతులు, 23 వేల 548 రైతు కుటుంబాలకు రూ. 144 కోట్ల రుణమాఫీ వర్తిస్తుందని, ప్రభుత్వ నిబంధనల మేరకు ఈ పథకం స్వల్పకాలిక పంట రుణాలకు తేదీ 12 డిసెంబర్,2018 లేదా ఆ తరువాత మంజూరైన లేక రెన్యువల్ అయిన రుణాలకు 09-డిసెంబర్, 2023 తేదీ నాటికి బకాయి ఉన్న పంట రుణాలకు ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. రేషన్ కార్డు లేని వారికి కూడా ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు.

మొదటి విడతగా ఒక లక్ష వరకు,

రెండవ విడతలో మరో లక్ష వరకు దశల వారీగా రుణమాఫీ కార్యక్రమం అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ పథకంలో ప్రయోజనం పొందే లబ్ధిదారుల జాబితాను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని బ్యాంకులు, సహకార శాఖ ద్వారా రైతులకు నేరుగా వారి వారి ఖాతాలలో రుణమాఫీ సొమ్ము జమవుతుందని అన్నారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో వ్యవసాయ శాఖ బ్యాంకులతో కలిపి కమిటీలను ఏర్పాటు చేస్తామని అన్నారు. ఇట్టి కమిటీల ద్వారా వివిధ కారణాల వల్ల తలెత్తే సమస్యలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరిష్కరించడం జరుగుతుందన్నారు. రైతు రుణమాఫీ కోసం వచ్చే రైతులకు పూర్తిగా సహకరిస్తూ వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా బ్యాంకర్లు, వ్యవసాయ, సహకార శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి సహకరించాలన్నారు. సాయంత్రం 4:00 గంటలకు అన్ని మండల కేంద్రాలలో రైతు వేదికల వద్ద రుణ మాఫీ పై గౌరవ ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లాలోని 24,398 లబ్ధిదారుల ఖాతాలకు నేరుగా లక్ష రూపాయల వరకు రుణమాఫీ డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్, డిసిఓ ప్రసాద్ రావు, ఎల్డిఎం అయ్యపు రెడ్డి, బ్యాంకర్లు, వ్యవసాయ శాఖ మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

AMBA GADWAL DI

రైతుల 2లక్ష రుణమాఫీ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ...

అక్షర విజేత గద్వాల్ బ్యూరోగద్వాల పట్టణంలో డప్పు డబ్బు చప్పుళ్లతో ఎడ్ల బండ్ల ర్యాలీ చేస్తూ అంబరాన్నింటిన రైతున్నల సంబరాలు రైతున్నల కోసం రుణమాఫీ ఇచ్చి మాట నిలబెట్టుకున్న ప్రజా ప్రభుత్వం రైతు బాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి సరితమ్మ సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటాన్నికి పాలాభిషేకం చేసిన మాజీ జడ్పీ చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరిత తిరుపతయ్య మున్సిపల్ చైర్మన్ బి.యస్.కేశవ్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలో రైతుల 2లక్ష రుణమాఫీ చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ... సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటాన్నికి గద్వాల పట్టణం పాతబస్టాండ్ రాజీవ్ సర్కిల్ నందు మున్సిపల్ చైర్మన్ బి.యస్.కేశవ్ అధర్వంలోఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మాజీ జెడ్పి చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి సరిత తిరుపతయ్య తో పాటు కౌన్సిలర్స్, గద్వాల టౌన్ కాంగ్రెస్ పార్టీ పెద్దలు సీనియర్ నాయకులతో కలిసి సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటాన్నికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంచుకొని సంబరాలను అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సరితమ్మ మాట్లాడుతూ.రైతు రాజు రైతన్నలందరూ బాగుంటేనే మనందరం బాగుంటామన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో హామీలో భాగంగా ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని సోనియాగాంధీ ఆశీస్సులతో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఆగష్టు 15 నాటికీ రైతులకు రుణమాఫీ చేస్తామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల పరిపాలనలో రైతులకు ఇచ్చిన హామీ లను నెరవేర్చలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పిన విధంగానే మొదటి విడతగా 1 లక్ష లోపు రుణమాఫీ కి శ్రీకారం చుట్టారని హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి కీ గద్వాల నియోజకవర్గ ప్రజల తరపున రైతాంగం తరపున వారికీ సరితమ్మ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కౌన్సిలర్స్,గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షులు,ఇషాక్,కాంగ్రెస్ పార్టీ పెద్దలు సీనియర్ నాయకులు కార్యకర్తలు మరియు యూత్ సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

సొసైటీలో భారీ మోసం నిందితులను కఠినంగా శిక్షించాలి

తల్లాడ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిరణ్ డిమాండ్

అక్షర విజేత తల్లాడ:తల్లాడ పట్టణం సొసైటీ పరిధిలో జరిగినటువంటి మోసాలపైయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటికి కిరణ్ కుమార్ మాట్లాడుతూ స్థానిక మండల కేంద్రాల్లో ఉన్నటువంటి సొసైటీలో 2018, సంవత్సరంలో దాదాపుగా 2200, ఏటీఎం కార్డ్స్, దుగ్గిదేవర వెంకటకృష్ణ, బెల్లంకొండ వీర సైదులు , కొంతమంది సొసైటీలో పనిచేస్తున్న సిబ్బంది దొంగిలించి అందులో ఉన్నటువంటి డబ్బులు డ్రా చేసుకున్న వైనం ఇది అందరికీ తెలిసిన విషయమే, కానీ ఎవరైతే డబ్బులు డ్రా చేసి ఏటీఎం కార్డులు దొంగిలించి నారు ఇందులో ఎంతమంది పాత్ర ఉన్నది అనేది పూర్తిగా బయటికి రాలేదు, ఓపెద్ద నాయకుడు ఇదంతా నడిపించిండు అనేది అప్పటిలో ఒక సమాచారం, దానితోపాటు పంచాయతీ ఎన్నికలు జరుగుతున్న రోజులు ఈ డబ్బులన్నీ వాటికి ఉపయోగించారనేది ఒక సమాచారం కానీ చర్యలు తీసుకోవాల్సినటు వంటి అధికారులు సొసైటీ పెద్దలు దొంగతనం జరిగింది చేసిన వారు ఎవరు అని తెలిసినా కానీ వారిపై ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరమని, వీరి ద్వారా నష్టపోయిన రైతులు ఆవేదన చెందుతున్నారు అని కిరణ్ ఈ సందర్భంగాచెప్పడం జరిగింది ఇవే కాకుండా సుమారుగా 700 ,మంది రైతులు 42 లక్షల, వరకు దోపిడీ జరిగిందనేది నిర్ధారణ అయింది ,అంతేకాకుండా ఏటీఎం కార్డులు లో ఉన్నటువంటి డబ్బులను వేరువేరు రాష్ట్రాలలో వేరువేరు ప్రదేశాలలో తిరిగి డబ్బులు డ్రా చేయడం జరిగింది. దీనిపైన చాలా పోరాటాలు ధర్నాలు జరిగినవి కానీ ప్రభుత్వం ఎవరి మీద ఇంకా చర్యలు తీసుకోలేదు, ఎవరైతే చర్యలకి పాల్పడ్డారు వాళ్ళ మీద ఇంకా చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరం అని ఆయన చెప్పడం జరిగింది బాధితులు రైతులు ఆందోళన వ్యక్తం చేశారు, ఇదే సొసైటీలో పని చేస్తున్నటువంటి ప్రస్తుతం ఉన్నటువంటి వ్యక్తులు ,ఆరోజు చేసినటువంటి స్కాం లో కూడా పాల్గొన్నట్టు చెప్పారు ప్రభుత్వం దీనిపై చర్య తీసుకోవాలని ఎవరైతే ఇటువంటి వాటిని ప్రోత్సహిస్తున్నారు వారి పైన దోపిడీకీ పాల్పడిన వారి పైన కేసులు బనాయించి కఠినమైన శిక్షలు విధించాలని యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిరణ్ కుమార్ చెప్పడం జరిగింది అంతేకాకుండా ,క్లియర్ గా సొసైటీ లో పనిచేస్తున్న సిబ్బందితో మిలాకత్ అయ్యి అప్పట్లో అధికారంలో ఉన్నపార్టీ పెద్దలు అండదండలతో శంషాగిరి గా దొంగతనం చేసిబయట సమాజానికి భయపడకుండా చట్టాలకి లోబడి ఉండకుండా బయట తిరుగుతున్నారు వీరి బాధితులు ఇంకా చాలా మంది ఉన్నారు దొంగలు తీసుకున్నటు వంటి డబ్బులకు రైతులు చాలామంది అధిక వడ్డీలు చెల్లించారు డబ్బులు రైతులు తీసుకోకపోయినా వీళ్ళ పేరు మీద డబ్బులు డ్రా అయినాయి కాబట్టి అప్పు వీళ్ళ కింద చూపెట్టింది అలా చాలా వరకు రైతుల దగ్గర రికవరీ చేయడం జరిగింది సొసైటీలో అనేకమైనటు వంటి లోపాలు ఉన్నాయి కానీ చర్యలు తీసుకోవాల్సినటు వంటి పైన ఉన్న అధికారులు ఇంతవరకు చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో రైతుల్లో బ్యాంకులు పై సమాజంపై నమ్మకం పోతుంది కాబట్టి దొంగలు ఎవరో క్లియర్గా అర్థమైంది కాబట్టి వాళ్లని వాళ్ళ దగ్గర రావాల్సినటువంటి డబ్బులు రికవరీ చేసి రైతులందరికీ ఇచ్చే విధంగా ప్రయత్నాలు చేసి వారికి తప్పకుండా శిక్ష పడే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి ఇంకా ఎవరైనా చేయాలి అంటే ఈ దొంగలకు సహకరించిన అధికారులు కూడా వారి యొక్క ఉద్యోగాల నుంచి సస్పెండ్ చేయాలి అప్పుడుగాని చట్టాలపై గౌరవం పెరిగి తప్పు చేయాలంటే భయపడతారు అని కిరణ్ చెప్పడం జరిగింది పూర్తి విచారణ జరిపి రైతులుకి రావాల్సినటువంటి డబ్బులు తిరిగి ఇవ్వాలి వారి కట్టినటువంటి వడ్డీ కూడా వారికి ఇవ్వాలి అంతేకాకుండా ఈ స్కామ్ లో ఎంత మంది పాల్గొన్నారు ఎంతమంది పాత్ర ఉన్నదో వారందరినీ శిక్షించే విధంగా చర్యలు తీసుకొని ఎవరైతే నష్టపోయారో వారందరికీ న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ విషయంపై రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు ని కూడా కలవడం జరిగింది సార్ కి కూడా ఈ స్కామ్ యొక్క వివరాలు అందించామని, దీని పైన విచారణ చేస్తామని మంత్రి చెప్పడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు,

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక

మల్లమ్మ కుంటను సందర్శించిన ఏఐసీసీ కార్యదర్శి,మాజీ ఎమ్మెల్యే డా. సంపత్ కుమార్

అక్షర విజేత వడ్డేపల్లి జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజక వర్గం వడ్డేపల్లి మండలం తనగల గ్రామంలో మల్లమ్మ కుంట రిజర్వాయర్ ఏర్పాటు చేయాలనే సంకల్పంతో బుధవారం రోజు నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేయడంతో తక్షణమే స్పందించి ఆయా శాఖలకు సంబంధించిన అధికారులను పంపించడం జరిగింది. యంత్రాంగంతో కలిసి నేడు మల్లమ్మకుంటని సందర్శించి అధికారులతో చర్చించి రిజర్వాయర్ ఏర్పాటుతో ఆప్రాంత ప్రజలకు కలిగే ప్రయోజనాలు,విధి విధానాల పైన సుదీర్ఘ ప్రణాళిక ప్రకారం రైతులు,అధికారుల సూచనలు సేకరించి,ఈ రిజర్వాయర్ ఏర్పాటు కారణంగా భూమిని కోల్పోయే బాధితులకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి న్యాయం జరిగేలా చూస్తామని, సంబంధిత శాఖ అధికారులు వెంటనే మల్లమ్మ కుంట రిజర్వాయర్ ఏర్పాటు పనులను త్వరితగతిన పూర్తి చేయాల్సిందిగా ఏఐసీసీ కార్యదర్శి ,మాజీ ఎమ్మెల్యే డా.%ూూ% సంపత్ కుమార్ కోరారు.ఈ కార్యక్రమంలో సంబధిత నీటి పారుదల,రెవెన్యూ శాఖల అధికారులు,రైతులు,కాంగ్రెస్ నాయకులు,కిసాన్ సెల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతన్నలకు ఏకకాల రుణమాఫీ పండగ

చొప్పదండి మండలంలో రైతన్నల కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలియజేస్తూ క్షీరాభిషేకం చేసిన మండల అన్నదాతలు

అక్షర విజేత,చొప్పదండి:తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి ఊరట కలిగించేలా గతంలో ఇచ్చిన హామీ మేరకు నేడు సాయంత్రం 4 గం.లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష రూపాయల వరకు ఉన్న వ్యవసాయ ఋణాలను చెల్లించడానికి, రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేసే కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా చొప్పదండి మండల కాంగ్రెస్ నేతలు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేశారు. అనంతరం టపాకాయలు కాల్చి స్వీట్ల పంపిణి చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆరు గ్యారంటీలను ఒక్కొకటిగా అమలు చేయడంతో పాటు ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రైతు ఋణమాఫీ ప్రక్రియను మాట ఇచ్చిన కన్నా ముందే లక్షలోపు వ్యవసాయ ఋణాలను మాఫీ ప్రక్రియ అమలు చేయడం చూస్తుంటే రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని చూపిస్తుందన్నారు. త్వరలోనే మిగిలిన రైతుల ఖాతాల్లో కూడా డబ్బులు జమ అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ శ్రేణులు, రైతులు పాల్గొన్నారు.

కుండ పోత వర్షం స్తంభించిన జనజీవనం

నిండుకుండల్లా జలాశయాలు పొంగి పొర్లిన వాగులు

అక్షర విజేత అశ్వారావుపేట భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఉదయం 5 గంటల నుంచి ఎడతెరిపిలేని కుండపోత వర్షం పడటంతో వాగులు పొంగిపొర్లి ఎక్కడికక్కడే జనజీవనం స్తంభించింది మండలంలోని గుమ్మడవల్లి ప్రాజెక్టు లోకి భారీగా వరద నీరు చేరడంతో ఇరిగేషన్ అధికారులు ప్రాజెక్టు దగ్గరకు చేరుకొని మూడు గేట్లు ద్వారా 23,000 వేల క్యూ సిక్కులు నీరు దిగువకు వదిలినట్లు ఏఈ కృష్ణ తెలిపారు. అంకమ్మ చెరువు పూర్తిస్థాయిలో నిండి అలుగు పారడంతో అశ్వారావుపేట నుండి దిగువ ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోయాయి అంకమ్మ చెరువు వరద కాలువ భారీగా ప్రవహించడంతో పరిసర ప్రాంతాల్లో పంట పొలాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. అశ్వారావుపేట నుండి భద్రాచలం వెళ్లే మార్గంలో భారీ వృక్షం కూలిపోవడంతో ట్రాఫిక్కు అంతరాయం కలిగింది విషయం తెలుసుకున్న పోలీసు అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని మిషన్లతో సహాయంతో చెట్టును పక్కకు తప్పించి ట్రాఫిక్కు కు అంతరాయం లేకుండాచేశారు. అంత భారీ వర్షం లో పోలీసులు చేసిన సహాయానికి పలువురు అభినందించారు.

Latitude: 17.42664
Longitude: 81.16159
Elevation: 126.86±24 m
Accuracy: 92.4 m
Time: 18-07-2024 11:58
Note: Peddavaagu Project, Gummadavalli
Powered by NoteCam

దమ్మపేట మండలం జమీందారు బంజరలో పిడుగుపాటుతో ఇద్దరు మరణించారు కుటుంబ సభ్యులు కన్నీరు మునీరవుతున్నారు. అశ్వారావుపేట నుండి వెలేరుపాడు వెళ్లే మార్గంలో వరదలో చిక్కుకున్న ప్రయాణికుల్ని పోలవరం ఎమ్మెల్యే సిర్రి బాలరాజు సంఘటన స్థలానికి చేరుకొని హెలికాప్టర్ సహాయంతో ప్రయాణికులను కాపాడారు. తుఫాన్ కారణంగా రెండు మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసర పరిస్థితి అయితే తప్ప ఎవరు బయటకు వెళ్ళరాదని.అధికారులు సూచించారు,

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మెల్యే జారె

అక్షర విజేత ఖమ్మంఖమ్మంజిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల అధ్యక్షతన రాజ్యసభ సభ్యురాలు శ్రేణుకా చౌదరి. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామ్ రెడ్డితో. కలిసి మీడియా సమావేశంలో అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ.మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలుచేస్తామన్న ఆరు గ్యారంటీలలో భాగంగా ఎన్నికల మ్యానిఫెస్టో లో పొందుపరచిన రాష్ట్రంలోని ప్రతీ రైతుకు 2 లక్షల రూపాయల రైతుఋణ మాఫీ ని అధికారంలోకి వచ్చిన 7 నెలలలోనే ఇచ్చిన హామీని నెరవేర్చుతూ 18.07.2024 సాయంత్రం 4:00 గంటలకుతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిచే.డా. బీ. ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం హైదరాబాద్ నుంచి వర్చువల్ విధానంతో రైతు ఋణమాఫీ ని ప్రారంభిస్తున్నందున. అశ్వారావుపేట నియోజకవర్గం నుంచి ఎంతోమంది రైతులకు లబ్ధిచేకూరుతున్నందువలన వారందరి తరుపున కాంగ్రెస్ పార్టీకి, పార్టీ పెద్దలకు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికీ , ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్కకి, అలాగే వ్యవసాయ శాఖామాత్యులకు, రాష్ట్ర మంత్రులతో పాటు అధికారులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నఅశ్వారావుపేట నియోజకవర్గశాసనసభ్యులు, ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు,

వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

అత్యవసరమైతే డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీస్ వారి సేవలు పొందండి : ఎస్పీ రోహిత్ రాజు

BHADRADRI KOTHAGUDEM

అక్షర విజేత కొత్తగూడెం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల వలన జిల్లాలోని నదులు,వాగులు,వంకలు,చెరువులు పొంగి ఉధృతంగా ప్రవహిస్తూ రోడ్లపైకి నీరు చేరే అవకాశం ఉన్నది.కావున కాలి నడకన మరియు వాహనాలతో ప్రజలు రోడ్లు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్. సూచించారు.సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని తెలిపారు.జిల్లా పోలీసు యంత్రాంగం ఇతర శాఖలతో కలిసి ఇప్పటికే వర్షాల కారణంగా ప్రమాదకరంగా మారుతున్న రహదారులు మరియు చెరువులు,వాగులు,నదుల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలియజేసారు.వరదల్లో చిక్కుకుని ఆపదలో ఉన్న వారిని రక్షించడానికి ఇప్పటికే జిల్లా పోలీస్ శాఖ తరపున 24ఐ7 అందుబాటులో ఉండేవిధంగా డిడిఆర్ఎఫ్ బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ప్రజలు ఎవరైనా విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లయితే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి సమాచారం అందించి పోలీసు వారి సేవలను పొందాలని కోరారు.ప్రమాదాలు వాటిల్లకుండా పోలీసు వారు చేపట్టే చర్యలకు ప్రజల సహకరించాలని ఈ సందర్భంగా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

వైభవంగా శ్రీదేవి- భూదేవి సమేత శ్రీ ఆనంతపద్మనాభ స్వామి వారి కళ్యాణోత్సవం

దర్శించుకున్న భక్తజనం

అక్షరవిజేత, పాపన్నపేటపాపన్నపేట మండలపరిదిలోని నాగసానిపల్లి గ్రామము లో కొలువుదీరిన శ్రీదేవి–భూదేవి శ్రీ ఆనంతపద్మనాభ స్వామి వారి కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ అనువంశిక ధర్మకర్తలు, అర్చకులు రావికోటి రామశర్మ, సదాశివశర్మ,శ్రీనివాసశర్మ,శంకర్ శర్మ,శ్రీనాథశర్మ, పార్థీవ శర్మ లు స్వామి వారలను వివిధరకాల పూలతో అత్యంత సుదరంగా పట్టు వస్త్రాలతో అలంకరించి విశేష పూజలు నిర్వహించారు.అనంతరం శ్రీదేవి–భూదేవి శ్రీ అనంత పద్మనాభ వారి కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ గర్భాలయంలో శ్రీ ఆనంతపద్మనాభ స్వామివారి కి ప్రత్యేక విశేషాలంకరణ, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో పెద్దసంఖ్యలో తరలివచ్చి శ్రీ ఆనంతపద్మనాభ స్వామివారి కళ్యాణోత్సవాన్ని తిలకించి,స్వామివారిని దర్శించుకొని తరించారు. ఆలయ అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు ను , స్వామి వారి అనుగ్రహాన్ని అందజేశారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించగా భక్తులు భోజనాలను స్వీకరించారు.ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో భక్తులు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

అమ్మ మాట అంగన్వాడి బడిబాట చారకొండలో

అక్షరవిజేత,చారకొండ:ఐసిడిఎస్,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చారకొండ మండల కేంద్రంలో గురువారం అంగన్వాడి పాఠశాల లో ఐసిడిఎస్ సూపర్వైజర్ రషీదా బేగం ఆధ్వర్యలో అమ్మ మాట అంగనివాడి బడిబాట కార్యక్రమం అంగన్వాడి ఉపాధ్యాయులతో చేపట్టారు.గ్రామంలో పిల్లల తల్లిదండ్రులతో సూపర్వైజర్ మాట్లాడుతూ 3–5 సంవత్సరాల పిల్లలను అంగన్వాడీలో చేర్పించాలని,ప్రైవేట్ పాఠశాలలకు గీటుగా అంగన్వాడీలో బోధన ఉంటుందని,పిల్లలకు ఆట పాటలతో కూడిన విద్య,మంచి పోషకాలు కలిగిన రుచికరమైన పౌష్టికరమైన ఆహారం అందిస్తుందని కనక పిల్లల తల్లిదండ్రులు అంగన్వాడీల్లో చేర్పించాలని అన్నారు. అంగన్వాడి టీచర్ అన్నపూర్ణ,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

భవానంద ఆశ్రమంలో ప్రత్యేక పూజలు

రామకోటి రామరాజు దంపతులు

అక్షర విజేత గజ్వేల్ :మర్కుక్ మండలం భవానందాపూర్ గ్రామంలోని శ్రీ పాండురంగ ఆశ్రమంలోని 93వ ఆషాడ ఉత్సవాల్లో భాగంగా గురువారం నాడు శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు పుష్ప దంపతులు.ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ పాండురంగని కరుణ కటాక్షాలతో పాడిపంటలు సమృద్ధిగా పండి రైతు చల్లగా ఉండాలని కోరారు. హరేరామ హరేకృష్ణ నామ స్మరణ చేయడం వల్ల మనస్సుకు మనశాంతి కలుగుతుందన్నారు. రామ నామ స్మరణ సర్వ పాప హరణ అన్నారు. కడవరకు తోడుండేది రామనామం ఒక్కటే అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కులకర్ణి రఘు, కొండకండ్ల పవన్ కుమార్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

అంజన్న సేవలో ఎమ్మెల్యే సంజయ్

అక్షర విజేత మల్యాల కొండగట్టుతెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామం లోని శ్రీ కొండగట్టు ఆంజనేయస్వాని గురువారం కోరుట్ల ఎమ్మెల్యే కె.సంజయ్ కుమార్ దర్శించుకున్నారు.ఆలయ అధికారులు అర్చకులు ఆయనకు ఘన స్వాగతం పలుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో సూపరిండెంట్ శ్రీనివాస్ శర్మ,ఉప ప్రధానార్చకులు చిరంజీవి మరియు అధికారులు అర్చకులు హెూంగార్డ్స్ పాల్గొన్నారు.

18 Jul 2024 11:41 am

ఈ దశాబ్దపు రైతన్నలకు అతి పెద్ద రుణమాఫీ పండుగ

అక్షర విజేత ఎర్రుపాలెం:తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ చేస్తున్న శుభ తరుణంలో రాష్ట్రమంతా అంబరాన్ని అంటే సంబరాలను ప్రతి రైతు వేదికలలో గురువారం అత్యంత వైభవో పేతంగా కాంగ్రెస్ నాయకులు జరుపుకున్నారు.

ఎర్రుపాలెంమండలం మీనవోలు రైతు వేదికలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆసక్తిగ తిలకిస్తున్న రైతు సోదరులు వరంగల్లో అగ్ర నేత రాహుల్ గాంధీ రైతన్నలకు ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి నెరవేర్చి నిలబెట్టుకున్నారని ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పట్టుబట్టి రుణమాఫీ చేసే విధంగా నిద్రాహారాలు మాని విజయం సాధించారని హర్షణ వ్యక్తం చేశారు. ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు కంటే ముందే రెండు లక్షలు రుణమాఫీ చేస్తుందని ఇది రైతు పక్షపాతి పార్టీ మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అని రుజువు చేసింది. రాష్ట్రమంతా రైతన్నలకు ఈ దశాబ్దపు కీలకమైన అతిపెద్ద రుణమాఫీ పండుగ అని వేడుకలు జరుపుకున్నారు.కాంగ్రెస్ మండల అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి.భద్రాచలం ట్రస్టు బోర్డు మాజీ చైర్మన్ ఐలూరు వెంకటేశ్వర్ రెడ్డి, పిసిసి సభ్యులు శీలం ప్రతాప్ రెడ్డి, అనుమోలు వెంకటకృష్ణారావు, శ్రీనివాసరెడ్డి, మీడియా ఇన్చార్జి మల్లెల లక్ష్మణరావు,ఎంపీపీ దేవరకొండ శిరీష,షేక్ ఇస్మాయిల్,కంచర్ల వెంకట నరసయ్య,క్లస్టర్ ఇన్చార్జులు, మహిళా మణులు ,కాంగ్రెస్ అభిమానులు,రైతు సోదరులు విరివిగా పాల్గొన్నారు

అర్బన్ అభివృద్ధి ఆరు నెలలు వెనక్కి

శంకుస్థాపన లేదు . . ప్రారంభోత్సవాలు లేవు

సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ఊసే లేదు

జిల్లాలో అర్బన్ నియోజకవర్గంలో విచిత్ర పరిస్థితి



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ జిల్లాలో అన్నీ నియోజకవర్గాల పరిస్థితి వేరు . . నిజామాబాద్ అర్బన్ పరిస్థితి వేరు అన్న చందంగా పరిస్థితి మారింది. నిజామాబాద్ నగరంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత డెవలప్ మెంట్ కార్యక్రమాల ఊసే లేకుండాపోయింది. గతేదాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నిజామాబాద్ జిల్లాలో ఇద్దరు కాంగ్రెస్, ఇద్దరు బీజేపీ, ఒక బీఆర్ఎస్ అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా గెలుపొందిన విషయం తెల్సిందే. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆయా నియోజకవర్గాల్లో గెలిచిన ఎమ్మెల్యేలు ఇప్పటికే శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. నిజామాబాద్ జిల్లాలోని బోధన్, నిజామాబాద్ రూరల్ లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎలాంటి పదవులు లేకున్నా తన నియోజకవర్గాల్లో అభివృద్ధి కార్యక్రమాలను చేస్తున్నారు. బాల్కొండ, ఆర్మూర్ లలో సిట్టింగ్ ఎమ్మెల్యేల కన్నా ఓడిన కాంగ్రెస్ అభ్యర్థులే నియోజకవర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం వద్ద ఒత్తిడి తెచ్చి మరీ నిధులను విడుదల చేయిస్తున్నారు. కానీ నిజామాబాద్ అర్బన్ లో మాత్రం డెవలప్ మెంట్ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. ఇప్పటికి అర్బన్ లో ఎమ్మెల్యేగా బీజేపీ అభ్యర్థి ధన్ పాల్ సూర్యనారాయణ గెలిచి ఆరు నెలలు గడిచిపోయాయి. పార్లమెంట్ ఎన్నికల కోడ్ పేరుతో మూడు నెలల కాలం హరించుకపోయింది. కానీ నిజామాబాద్ అర్బన్ లో ఒక్క శిలాఫలకం వేసింది లేదు . . అభివృద్ధి పనులకు పునాదులు వేసిన దాఖలాలు లేవు. గత ప్రభుత్వంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యేగా రెండుసార్లు గెలిచిన బిగాల గణేష్ గుప్త అనాడు చేసిన అభివృద్ధి తాలుకు శిలాఫలకాలు దర్శనిస్తున్నాయి. నిజామాబాద్ అర్బన్ లో పండుగలు, పబ్బాలకు, ఉత్సవాల కార్యక్రమాలకే లోకల్ ఎమ్మెల్యే పరిమితమయ్యాడని వాదనలు వినిపిస్తున్నాయి. అర్బన్ లో కనీసం ఓడిపోయిన కాంగ్రెస్ నాయకులైన డెవలప్ మెంట్ కార్యక్రమాలను చేస్తున్నారా అంటే అది లేదు. కాంగ్రెస్ లో ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఒక వర్గంగా, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ ఆలీ మరో వర్గంగా గ్రూపు రాజకీయాలు సాగుతున్నాయి. మొన్నటి వరకు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు గట్టిగా ప్రచారం చేసి అర్బన్ నియోజకవర్గంలో మొదటి స్థానంలో నిలువడం కమలం పార్టీకి షాక్ ఇచ్చినట్లయింది. ఆరు నెల కాలంలోనే బీజేపీకి వచ్చిన మెజార్టీ కాంగ్రెస్ తన్నుకుపోవడంతో కమలనాథులకు మింగుడు పడడం లేదు. ప్రధానంగా నిజామాబాద్ అర్బన్ పై బీజేపీ పోకస్ ఎక్కువగా ఉంటుంది. గడిచిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 29 మంది కార్పొరేటర్లు గెలువగా గత ప్రభుత్వ హయంలో డజన్ కు పైగా కార్పొరేటర్లు పార్టీలు మారారు. అయితే తాజాగా అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఘర్ వాపస్ కార్యక్రమంలో భాగంగా వారు తిరిగి వచ్చినా నగరంలో మాత్రం బీజేపీ గ్రాఫ్ పెరుగకపోవడం ఆ పార్టీ నాయకులు ఊహించుకోలేకపోతున్నారు. గతంలో ఒకసారి ఓటమి చెంది మరోసారి టికెట్ దక్కని దాణకర్ణుడిగా పేరొందిన ధన్ పాల్ సూర్యనారాయణ నగర ప్రజలు అక్కున చేర్చుకుని ఎమ్మెల్యేగా గెలిపిస్తే అభివృద్ధి మాత్రం శూన్యంగా ఉండడం ఆ పార్టీ కార్యకర్తల్లోనూ నైరాశ్యం నెలకొంది. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ రెండవ స్థానానికి పరిమితం కావడంతో వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో ప్రభావం చూపుతుందని ఆ పార్టీ క్యాడర్ భయపడుతుంది. ధన్ పాల్ సూర్యనారాయణ ప్రభుత్వానికి నిధుల కోసం ఒత్తిడి తెస్తున్నా అధి ఏ మాత్రం ప్రభావం చూపడం లేదని చెప్పాలి. అందుకే అర్బన్ నియోజకవర్గంలో ఇప్పటి వరకు కొత్తగా ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత ఒక శంకుస్థాపన గానీ ప్రారంభోత్సవ అధికార కార్యక్రమాలు జరుగకపోవడమే ఉదాహరణగా చెప్పాలి. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండడంతో ఆ పార్టీ అభ్యర్థులు గెలిచిన చోట, ఆ పార్టీ ఎమ్మెల్యే అ భ్యర్థులు ఓడిపోయినప్పటికీ ఇంచార్జిలుగా నియోజకవర్గ డెవలప్ మెంట్ బాధ్యతను ఎత్తుకోవడంతో జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో ఇప్పటికే శంకుస్థాపనాలతో పాటు నిధులు మంజూరు కార్యక్రమం జోరుగా సాగుతుంది. కానీ అర్బన్ నియోజకవర్గానికి వస్తే మాత్రం ఎలాంటి డెవలప్ మెంట్ కార్యక్రమాలకు ప్రభుత్వం నుంచి నిధులు వచ్చింది లేదు . . పనులు ప్రారంభించి లేదు . . అని మాట ప్రజల్లో వినిపిస్తోంది.

హత్యాయత్నానికి యత్నించిన నిందితుల అరెస్ట్

అక్షర విజేత మల్యాల కొండగట్టుమల్యాల మండలం మ్యాడంపెల్లి గ్రామానికి చెందిన గుర్రం చిన్న మల్లయ్య పై హత్యాయత్నానికి ప్రయత్నించిన వ్యక్తులను ఎస్ఐ నరేష్ నమ్మకమైన సమాచారం బుధవారం రోజున మద్యాహ్నం ఎ 1 బాసవేని అంజి అతని అన్న ఎ 2 బాసవేని గంగాధర లను వారి ఇంటి వద్ద పట్టుకొని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ప్రెస్ నోట్ లో తెలిపారు.గుర్రం ఛిన్నమల్లయ్య కొడుకు గుర్రం రాజ్ కుమార్,(23)బాసవేని గంగాధర్ యొక్క బిడ్డ ఇద్దరు కలిసి గత కొంత కాలంగా ప్రేమించుకుంటున్నారు.ఇట్టి ప్రేమ విషయం వాళ్ళ ఇంట్లో తెలియాగ,గత కొంత కాలంగా వీరి ఊరు కుటుంబాల మద్య గొడవలు జరుగుతున్నాయి.పలుమార్లు బాసవేని గంగాధర, అతని తమ్ముడు,బాసవేని అంజి లు గుర్రం రాజ్ కుమార్ ను వారి బిడ్డను మరిచిపొమ్మని లేక పోతే చంపుతామని బేరించినారు.అయిన పట్టించుకొనకుండా గుర్రం రాజ్ కుమార్ ఎలాగైనా గుర్రం రాజ్ కుమార్ ను చంపాలని బాసవేని అంజి, అతని అన్న బాసవేని గంగాధరలు నిర్ణయించుకొని 14వ తేదీ రోజుననే రాత్రి అందదా 9 గంటలకు అతని ఇంట్లోకి వెళ్ళగా ఇంట్లో రాజ్ కుమార్ లేకపోవడంతో ఇంట్లోనే ఉన్న గుర్రం చిన్న మల్లయ్యను బాసవేణి అంజి తనతో తెచ్చుకున్న కత్తితో కడుపులో,ఛాతీ పైన పొడిచి అక్కడే ఇంట్లోనే ఉన్న పిట్టల అంజయ్య అడ్డుపడగా బాసవేణి గంగాధర వచ్చి వారిని నెట్టేసి బాసవేణి అంజిని తనతో ఇంట్లో బయటకు తీసుకొచ్చి పారిపోయారు.గుర్రం రాజ్ కుమార్ పిర్యాదు మేరకు ఎస్సై నరేష్ కేసు నమోదు చేసుకొని నిందితులను పట్టుకుని కోర్టు ముందు హాజరు పరుచారు.కార్యక్రమంలో సీఐ నీలం రవి ఎస్సై నరేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాపాలకే సేవా కేంద్రాల ఏర్పాటు కార్యక్రమాలు

ప్రజాపాలన సేవా కేంద్రం
PRAJA PALANA SEVA KENDR
Siddipet Collect

అక్షర విజేత సిద్దిపేటతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాలు ద్వారా ప్రజల సమస్యలను వివరించడానికి మరియు పరిష్కారానికై ప్రజాపాలకే సేవా కేంద్రాల ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి తెలిపారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని నేషనల్ ఇన్ఫర్మేషన్ కార్యాలయంలో(ఎన్ ఐసి) ఏర్పాటుచేసిన ప్రజాపాలన సేవ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగ్రవాల్ తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. జిల్లాలో 23 మండల కేంద్రాల్లో 5 మున్సిపాలిటీలతో పాటు కలెక్టరేట్ లో ప్రజాపాల సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎల్లప్పుడూ కార్యాలయ సమయవేళల్లో ప్రజలకు గ్యారంటీ లపైన ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ కేంద్రానికి విచ్చేసి పరిష్కరించుకోవాలని జిల్లా ప్రజలకు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిపిఓ దేవకీదేవి, ఈడిఎం ఆనంద్, కలెక్టరేట్ ఏవో అబ్దుల్ రెహమాన్ పాల్గొన్నారు.

రైతు రుణ మాఫీ కార్యక్రమం లో పాల్గొన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రాకేష్ షేట్కార్

అక్షర విజేత, నారాయణఖేడ్ ఈరోజు తెలంగాణ ప్రభుత్వం

ప్రతిష్టత్మాకంగా చేపట్టిన రైతు రుణ మాఫీ కార్యక్రమం నారాయణాఖేడ్ నియోజికవర్గం కల్హేర్ మండల్ లోని రైతు వేదికల్లో ఏర్పాటు సమావేశం లిరాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ షేట్కార్ పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా రాకేష్ షేట్కార్ మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం రైతులకు ప్రభుత్వం రుణ మాఫీ చేయడం జరిగింది అన్ని తెలిపారుఈ కార్యక్రమం లో మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోచన్న, దేవిదష్, శ్రీనివాస్ గౌడ్, నాగరాజు, శివకుమార్, సాయి చరణ్ రైతులు అధికారులు పాల్గొన్నారు

విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన సిర్పూర్ శాసన సభ్యులు

అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధిచింతలమానేపల్లి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధి బాలికా విద్యాలయంలో గురువారం విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పై అధ్యయనం చేయడానికి ఆ పాఠశాలను సందర్శించారు సిర్పూర్ శాసనసభ్యులు డాపాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా విద్యార్థులు మరియు అధ్యాపక బృందం అనేక సమస్యలు వారి దృష్టికి తీసుకురావడం జరిగింది.వెంటనే సమస్యలు పరిష్కరిస్తామని తెలిపివిద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేయడం జరిగింది.

దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లికించదగ్గ అంశం

నర్సంపేటఎమ్మెల్యే దొంతి

అక్షర విజేత చెన్నారావుపేటరైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమంలో ఎమ్మెల్యే దొంతి. మాధవరెడ్డి చేన్నరావుపేట మండలంలొ రైతు వేదికలో రైతు రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి. మాధవరెడ్డి రైతులతో కలిసి పాల్గొన్నారు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులను ఉద్దేశించి ప్రసంగిస్తారు.. ఈ ప్రసంగాన్ని రైతులు అందరూ కలిసి వీక్షించేందుకు రైతు వేదికలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్సింగ్ అనుసంధానాన్ని ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు ఏక కాలంలో 2 లక్షలు రుణమాఫీ చేయడం అనేది దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లికించదగ్గ అంశమని కొనియాడారు..కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వమని చెప్పడానికి ఇంతకు మించిన నిదర్శనం ఏముంటుందని అన్నారు.ఇచ్చిన మాట ప్రకారం నేడు ప్రజా ప్రభుత్వం రుణమాఫీ ప్రక్రియకు శ్రీకారం చుట్టిందని అన్నారు.

సాయంత్రం వరకు లక్ష లోపు రుణాలున్న 11.50 లక్షల మంది రైతుల రుణ ఖాతాల్లో ప్రభుత్వం నేరుగా నగదు జమ

చేయబోతుందని,ఆగష్టు 15 లోగా రెండు లక్షల లోపు ఉన్న రైతుల రుణాలు మాఫీ చేస్తుందని చెప్పారు..ఒక్క నర్సంపేట నియోజకవర్గం లోని ఆరు మండలాల్లోని 12,462 మంది రైతులకు గాను సుమారు 67 కోట్ల రూపాయలు రైతులకు ఖాతాలో జమ అయి రుణమాఫీ అవుతున్నాయి అన్నారు రైతన్నల రుణమాఫీ సంబురాలతో రాష్ట్రమంతా పండుగ వాతావరణం సంతరించుకున్నదని, అన్నదాతలు ఆనందోత్సాహాలతో కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో వివిధ శాఖ అధికారులు రైతులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు,

రైతుల 2లక్ష రుణమాఫీ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గద్వాల పట్టణంలో డప్పు డబ్బు చప్పుళ్లతో ఎడ్ల బండ్ల ర్యాలీ చేస్తూ అంబరాన్నింటిన రైతున్నల సంబరాలు.

అక్షర విజేత గద్వాల్ బ్యూరోరైతున్నల కోసం రుణమాఫీ ఇచ్చి మాట నిలబెట్టుకున్న ప్రజా ప్రభుత్వంరైతు బాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి సరితమ్మ సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటాన్నికి పాలాభిషేకం చేసినమాజీ జడ్పీ చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరిత తిరుపతయ్య మున్సిపల్ చైర్మన్ బి.యస్.కేశవ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలో రైతుల 2లక్ష రుణమాఫీ చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ.సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటాన్నికి గద్వాల పట్టణం పాతబస్టాండ్ రాజీవ్ సర్కిల్ నందు మున్సిపల్ చైర్మన్ బి.యస్.కేశవ్ అధర్వంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మాజీ జెడ్పి చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జ్ సరిత తిరుపతయ్య తో పాటు కౌన్సిలర్స్, గద్వాల టౌన్ కాంగ్రెస్ పార్టీ పెద్దలు సీనియర్ నాయకులతో కలిసి సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటాన్నికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంచుకొని సంబరాలను అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సరితమ్మ మాట్లాడుతూ.రైతు రాజు రైతన్నలందరూ బాగుంటేనే మనందరం బాగుంటామన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో హామీలో భాగంగా ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని సోనియాగాంధీ ఆశీస్సులతో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట

ప్రకారం ఆగష్టు 15 నాటికీ రైతులకు రుణమాఫీ చేస్తామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల పరిపాలనలో రైతులకు ఇచ్చిన హామీ లను నెరవేర్చలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పిన విధంగానే మొదటి విడతగా 1 లక్ష లోపు రుణమాఫీ కి శ్రీకారం చుట్టారని హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి కీ గద్వాల నియోజకవర్గ ప్రజల తరపున రైతాంగం తరపున వారికీ సరితమ్మ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కౌన్సిలర్స్,గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షులు,ఇషాక్,కాంగ్రెస్ పార్టీ పెద్దలు సీనియర్ నాయకులు కార్యకర్తలు మరియు యూత్ సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

గ్రామపంచాయతీ వర్కర్ల అక్రమ తొలగింపులు ఆపాలి

అక్షర విజేత అల్లంపూర్తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐ ఎఫ్ టి యు. ఆధ్వర్యంల అల్లంపూర్ మాజీ శాసన సభ సభ్యులు ఎస్ ఏ సంపత్ కుమార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా కోశాధికారి జమ్మిచేడ్ కార్తిక్ మాట్లాడుతూ .జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి గ్రామ పంచాయతీ కార్మికులను రాజకీయ నాయకుల మాటలు విని గ్రామపంచాయతీ కార్మికులకు తొలగించు చున్నట్టు ఎంపీడీవో మరియు గ్రామ సెక్రెటరీ కార్మికులకు నోటీసులు పంపడం సరైనది కాదని వారు మండిపడ్డారు గ్రామపంచాయతీ కార్మికులు రేయనక పగలనక గ్రామ అభివృద్ధికై పాటుపడుతూ పోరాడుతూ ఉన్నటువంటి కార్మికులను నిర్ధాక్షణంగా తొలగించాలని నోటీసులు ఇవ్వడం సరైన పద్ధతి కాదని వారు ఆవేదన వ్యక్తం చేశారుకార్మికులకు సరైన పద్ధతిలో జీతాలు పడకపోయినా కార్మికులు వారి సొంత ఖర్చులతో గ్రామ అభివృద్ధికై పాటుపడుతూ ఉంటే రాజకీయ నాయకులు వారి స్వలాభాల కోసం కార్మికుల పట్ల ఇలాంటి దౌర్భాగ్యమైన ఆలోచనలు చేయడ సరికాదు అని అన్నారు మాజీ

శాసన సభ సభ్యులు %యా% సంపత్ కుమార్ స్పందిస్తూ కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు కలగండగా అక్రమంగా తొలగించకుండా చూస్తానని వారు అన్నారు అలా ఎవరైనా కార్మికులను తొలగించే ప్రయత్నం చేస్తే వారిపై చర్యలు తీసుకుంటానని వారన్నారుఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జులకల్ మధు, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రరాములు తిమ్మప్ప, కార్మికులు వెంకటేశ్వరమ్మ, యశోదమ్మ, రంగన్న, జమ్మన్న, తదితరులు పాల్గొన్నారు

జాకినాల పల్లి సబ్ స్టేషన్ ముందు

అక్షర విజేత మహబూబ్నగర్ బ్యూరోఉర్కొండ పేట రైతుల ఆందోళన.జాకినాల పల్లి సబ్ స్టేషన్ ముందు ఉర్కొండ పేట రైతులు గురువారం ఆందోళనకు దిగారు గత నెల రోజులుగా పగలు, రాత్రి అనే తేడా లేకుండా విద్యుత్ సరఫరాలో అంతరాయం కొనసాగుతుండడం పట్ల రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోకపోవడం సరైంది కాదని.ఉర్కొండ పేట గ్రామ మాజీ సర్పంచ్ కృష్ణ గౌడ్ఆగ్రహం వ్యక్తం చేశారు ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోతే ఏడిఈ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఉర్కొండ పేట గ్రామస్తులు.బొల్గం యాదయ్య గౌడ్, ఆంచోజు రాజేష్ చారి, తిరుమోని బాలరాజ్ గౌడ్, కొండల్ గౌడ్, అశోక్ రెడ్డి, ఎండి అక్బర్, మోటపురం ఆంజనేయులు, ఎండి యూసఫ్, కప్పేరా చందు, అరవింద్ గౌడ్ ,తిరుపతి నాయక్, బోధ శ్రీధర్ రెడ్డి, బాలకృష్ణ యాదవ్, సాటు రాజేష్,మార్పకుల ఆంజనేయులు, ఎండి అల్తావ్, మట్ట ఆంజనేయులు, సాటు శ్రీశైలం, కాప్పేర శివ, కప్పెర గణేష్,తదితరులు గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

ఏక కాలంలో రెండు లక్షల రైతు రుణమాఫీ సందర్భంగా సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

కాంగ్రెస్ అధికార ప్రదినిధి తక్కళ్లపెల్లి రవీందర్ రావు

ఏక కాలంలో రెండు లక్షల రైతు రుణమాఫీ
పాలాభిషేకం

అక్షర విజేత ఖానాపురం తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు ఏక కాలంలో రూ. 2 లక్షల పంట రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ సందర్భంగా గురువారం నాడు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చీత్ర పటానికి ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి చీత్ర పటానికి ఖానాపూర్ మండలం అశోకనగర్ గ్రామం లో వరంగల్ కాంగ్రెస్ అధికార ప్రదినిధి తక్కళ్లపెల్లి రవీందర్ రావు, ఘనంగా పాలాభిషేకం చేశారు అనంతరం అయన మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు పంట రుణాలను బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను ముఖ్యమంత్రి ఏక కాలంలో 2 లక్షల పంట రుణమాఫీ చేస్తామని తక్షణమే చేయడం సంతోషం నియమని అన్నారు వ్యవసాయాన్ని పండగ చేయడమే కాంగ్రెస్ పార్టీ విధానమని వ్యాఖ్యానించారు రైయితుల పక్షాన కాంగ్రెస్ ఎల్లపుడు ఉంటుంది. ఈ కార్యక్రమంలో.. గ్రామ కాంగ్రెస్, పార్టీ, ఏల్డి శ్రీనివాస్, మండల వర్కింగ్ప్రెసిడెంట్, గట్టి సారంగపని,ఏస్సీ సల్, మండల అధ్యక్షులు అచ్చుతం, జాడి వెంకటేష్ బొంపల్లి అనిల్, ఎండి, సమద్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ రాష్ట్ర రైతుల పక్షపాతి. .రేవంత్ రెడ్డి......

అక్షర విజేత వనపర్తి
టీజేస్ జిల్లా అధ్యక్షులుయ0ఏ ఖాదర్ పాష తెలంగాణ రైతుల ఆత్మబందువు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గౌరవ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కు తీసుకున్న రైతు రుణమాఫీ మాఫీ నిర్ణయాన్ని హర్షిస్తూ .ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి గౌరవ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి కి స్థానిక ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూఈ సంధర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న రుణమాఫీ నిర్ణయం చరిత్రలో నిలిచి పోతుందని, అన్నారు... కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ రుణమాఫీ చేయడం సాధ్యం కాదు ఆని చెప్పిన కేసిఆర్, కేటీఆర్,హరీష్ రావు, బి ఆర్ ఎస్ నేతల మాటలు మోసపు మాటలు ఆని తెలంగాణ రైతాంగానికి అర్థం అయ్యిందని అన్నారు రైతుల పక్షపాతిగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలు భావిషత్తులో కుడా అండగా ఉంటారని ప్రజలు పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ రెండు లక్షల ఏకకాల రైతు రుణమాఫీ నేరుగా రైతుల రుణాల ఖాతాలోకి డబ్బులు జమ అయితాయి అని కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తీసుకున్న నిర్ణయానికి రాష్ట్ర మంత్రివర్గంనికి తెలంగాణ జన సమితి పార్టీ నుంచి శుభాకాంక్షలు తెలుపుతున్నాము. ...

రైతు రుణమాఫీ ప్రక్రియను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన చల్లా నరసింహారెడ్డి

అక్షర విజేత మహేశ్వరం మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మీర్పేట్ కాంగ్రెస్ సీనియర్ లీడర్ సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు %ః%తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి, విచ్చేసినారు రేవంత్ రెడ్డి, చిత్రపటానికి పాలాభిషేకం చేసి అనంతరం చల్లా నర్సింహా రెడ్డి, మాట్లాడుతూ సోనియా గాంధీ, గాని, రాహుల్ గాంధీ గాని, ప్రియాంక గాంధీ గాని, మల్లికార్జున కార్గే గాని, తెలంగాణ ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి, ఏదైతే రుణమాఫీ చేస్తామన్నము అది నిలబెట్టుకున్నాం తొలి విడతలోని లక్ష వరకు ఉన్న రుణమాఫీ మాఫీ ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేస్తున్నాము ఆర్థిక ఇబ్బందుల్లోన రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం రైతుల అకౌంట్లో లక్ష రుణమాఫీ దేశ రాజకీయ చరిత్రలో మంచి రోజు రుణమాఫీ చేస్తామంటే ఎంతోమంది అవహేళన చేశారు, 11 లక్షల రైతుల అకౌంట్లో 6098 కోట్ల రుణమాఫీ నిధులు విడుదల చేసాం, వడ్డీలకే కేసీఆర్ రుణమాఫీ సరిపోయింది రూపాయి రూపాయి పోగు చేసి లక్ష రుణమాఫీ చేస్తున్నాము రైతులు సంబరాలు చేసుకుంటున్నారు మన పాలనను చూసి పక్క రాష్ట్రాలు అనుసరించాలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు.గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీని ప్రభుత్వం చేస్తుందన్నారు.కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాతి అని అనాదిగా రైతుల శ్రేయస్సు కోసం సంక్షేమం కోసం పాటుపడ్డ చరిత్ర కాంగ్రెస్ పార్టీది అన్నారు.తెలంగాణలో ముఖ్యమైన జల ప్రాజెక్టులన్ని కాంగ్రెస్ హాయంలోనే నిర్మించిన విషయాన్ని గుర్తు చేశారువ్యవసాయానికి పునర్వైభవం తీసుకువచ్చి రైతుల కళ్ళలో ఆనందం చూడాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తపన అన్నారు. అందులో భాగంగా 2 లక్షల రూపాయల రుణమాఫీని ఒకే దఫాలో చేయడంతో రైతులంతా ఆనందంతో సంబరాలు చేసుకుంటున్నారని పేర్కొన్నారు.రైతు సంక్షేమం కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ తో పాటు రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించడంతో మెరుగైన మార్కెటింగ్ వ్యవస్థను కల్పించడానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందని తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కి రైతుల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నాను,ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు సిద్ధిలా మౌనిక శ్రీశైలం, బైగల బాలమణి, మాజీ ఎంపీటీసీ వెంకటేష్ గౌడ్,మాజీ ఎంపీటీసీ సిద్ధిలా దశరథ్,మాజీ కర్మాంఘాట్ హనుమాన్ టెంపుల్ డైరెక్టర్ వెంకటేష్ గౌడ్ మాజీ వార్డ్ మెంబర్ కీసరి యాదిరెడ్డి,డీసీసీ వైస్ ప్రెసిడెంట్ కృష్ణ చల్లా లింగారెడ్డి పాఠశాల చైర్మన్ గంగమ్మ, మీర్పేట్ మహిళా అధ్యక్షురాలు కే పద్మ, రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ పద్మారెడ్డి, సిద్దిశ్వర్ చారి పైళ శేఖర్ రెడ్డి,బిచ్చాయా నాయక్,మురళి గౌడ్, సంతోష్, పరశు రాం,సైదులు,రవీందర్ చారి, సుభాష్ రెడ్డి,విజయ్ రెడ్డి అరుణ్ తదితరులు పాల్గొన్నారు

చెప్పింది చేస్తాం చేసేది చెప్తాం సీఎం రేవంత్ రెడ్డి

రైతులకు రుణమాఫీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

చేసిన కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి

శ్రీ రేవంత్ రెడ్డి గారికి

అక్షర విజేత మహేశ్వరంమహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలంలోని కొత్తగూడ గ్రామ పరిధిలో కందుకూరు క్లస్టర్ రైతు వేదిక (తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ రైతు నేస్తం) ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రైతు రుణమాఫీ 2024 నిధుల విడుదల కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కెఎల్ఆర్, మహేశ్వరం మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి ,మండల మాజీ జడ్పిటిసి బొక్క జంగా రెడ్డి,తో కలిసి పాల్గొన్న రంగారెడ్డి జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ డాక్టర్ తీగల అనితా హరినాథ్ రెడ్డి,అనంతరం మండల %శ% రోడ్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు అనుముల రేవంత్ రెడ్డి, చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.కార్యక్రమంలో రైతులు ,వ్యవసాయ శాఖ అధికారులు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన అభిమన్యు రెడ్డి .

అక్షర విజేత మహబూబ్నగర్ బ్యూరో రాజాపూర్ మండలంలో చెన్నవేల్లి గ్రామానికి చెందిన కర్ణకోట నవీన్20 అకస్మాత్తుగా మరణించారు మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రాజయ్య, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పిట్టల రాములు, రాజాపూర్ మండల్ బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీర్ ఉపాధ్యక్షులు అచ్యుత్ రెడ్డి, సత్తయ్య, శ్రీను, నాగేష్, రవి, శంకర్, మైబు, శ్రీకాంత్, సురేష్, మల్లేష్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన 93 వ ఆశాడి ఉత్సవాలు

అక్షర విజేత గజ్వేల్ (మర్కుక్)సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాండురంగ ఆశ్రమంలో గురువారం అత్యంత వైభవోపేతంగా 93 వ ఆశాడి ఉత్సవాలు ముగిశాయి, ఉదయం నుంచే స్వామివారి దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో వరుస క్రమంలో స్వామివారిని దర్శించుకున్నారు నూతనంగా నిర్మించిన సాద మండపంలో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు, హరే రామ నామ సంకీర్ణం తో ఆశ్రమం ప్రాంగణం మారుమోగుతోంది, రుక్మిణి పాండురంగ స్వామిని దర్శించుకుంటే సర్వపాపాలూ వైదొలగుతాయని అష్టైశ్వర్యాలు చేకూరుతాయని ప్రజల విశ్వాసం అని ఆశ్రమ పురోహితులు తెలిపారు ఈ కార్యక్రమంలో మదునూరి వెంకటరమణ శర్మ, అప్పాల సత్యనారాయణ శర్మ, అప్పల రసరాజ శర్మ, విఠల శర్మ, శశిధర్ శర్మ,అప్పాల మాధవ శర్మ, రాధాపతి శర్మ, శివకుమార్ శర్మ, భవానంద శర్మ,శ్రీదర్ శర్మ, ఆశ్రమ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్, గద్వాల ఎమ్మెల్యే

అక్షర విజేత గద్వాల్ బ్యూరోగద్వాల రైతు రుణమాఫీ 2024 నిధుల విడుదల కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో భేటీ అయ్యారు.ఈ కార్యక్రమంలో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్బి.యం. సంతోష్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్, ఎల్ డి ఎం అయ్యప్ప రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ముఖ్యమంత్రి చిత్ర పటానికి శాసన సభ్యులు పాలాభిషేకం చేశారు. పండగ వాతావరణంలో ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు.

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

రైతు రుణమాఫీ రైతులు కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు

అక్షర విజేత మల్యాల కొండగట్టుమల్యాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు రుణమాఫీ అమలుపై హర్షం వ్యక్తం చేస్తూ రైతులతో కలిసి సంబరాల్లో పాల్గొన్నారు.మల్యాల రైతు వేదికలో నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్ కు మండల కాంగ్రెస్ నాయకులు రైతులు పాల్గొన్నారు.ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రైతు ఋణమాఫీ ప్రక్రియను రాష్ట్ర రైతాంగానికి ఊరట కలిగించేలా గతంలో ఇచ్చిన హామీ మేరకు గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష రూ వరకు చిన్న కారు రైతులకు వ్యవసాయ ఋణాలను మాఫీ చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ రాహుల్ గాంధీ,సీఎం రెవంత్‌రెడ్డి ఫ్లెక్సికి క్షీరాభిషేకం నిర్వహించారు.పట్టదారు పాసు పుస్తకం కలిగి ఉన్న ప్రతి రైతులకు రుణ మాఫీ చేస్తున్నామన్నారు.మండలంలో మొదటి విడుత రుణమాఫీ వల్ల 2207 మందికి లబ్ధి జరిగిందన్నారు.కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దొంగ ఆనంద్ రెడ్డి,దారం ఆదిరెడ్డి,వీరబతిని శోభారాణి వెలమ లక్మారెడ్డి,బతిని శ్రీనివాస్,నేరేళ్ళ సతీష్,దూడం రామాంజనేయులు,తాళ్ళ హరినాథ్,నక్క అనిల్,శనిగరపు తిరుపతి,మద్రి లక్మన్,లక్మణా చారి, చిరుత మారుతీ,జలం ముఖ్య నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

పెదవాగు ప్రాజెక్టుకు పొంచి ఉన్న పెనుముప్పు.

ప్రాజెక్టుకు భారీగా వచ్చి చేరుతున్న వరద నీరు

అక్షర విజేత అశ్వారావుపేట భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో పెద్ద వాగు ప్రాజెక్టుకు మూడు గేట్లు ఉండటంతో దిగువకు రెండు గేట్లు ద్వారా నీటిని విడుదల చేసిన అధికారులు . మూడో గేటు మొరాయించడంతో చేతులెత్తేసిన అధికారులునారాయణపురం గ్రామానికి సమీపంలో ఉన్న గుమ్మడివల్లి ప్రాజెక్టుకు వరద ముప్పు ప్రాజెక్టుకి భారీ ఎత్తున వరద పోటు ఎత్తడంతో అధికారులు నీటిని దిగువ విడుదల చేశారు ఇందులో భాగంగా రెండు గేట్ల ద్వారా నీటిని కిందకి విడుదల చేయగా మూడో గేటు తెరుచుకోవట్లేదు ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో అధికారులు చేతులెత్తేశారు వరద ప్రవాహం ఎక్కువ అవ్వడంతో కరకట్ట పైనుంచి నీరు ప్రవహిస్తుంది. కరకట్ట మీద సుమారు మూడు దగ్గరలా వరద పైనుంచి ప్రవహిస్తుంది భయాందోళనలో ప్రాజెక్ట కింద ఉన్న గ్రామాలు. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియక బిక్కుబిక్కుమంటున్న ప్రజలు. స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్. సంఘటన స్థలానికి చేరుకుని అధికారులకుసూచనలు ఇస్తున్నారు,ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని. ఎవరు వాగులు వంకలు దాటవద్దని కోరారు,

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

అక్షరవిజేత,చొప్పదండి:చొప్పదండి పట్టణానికి చెందిన బుర్ర రాజు అనారోగ్యం కారణంగా ఇటీవలే మరణించగా ఆ కుటుంబం నిరుపేద కుటుంబం అయినందున పట్టణంలోని సంతోష్ నగర్ యూత్ తరుపున 5600/- రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చీకట్ల గంగరాజు, ఉత్తర్ల శ్రీను, చీకట్ల కనకరాజు, పిట్టల రాజా, బినవేని రాజు, కుటుంబ సభ్యులు ఉన్నారు

కాంగ్రెస్ మాట ఇస్తే అది శిలా శాసనం...అందుకు నిదర్శనమే రుణ మాఫీ

సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి జూపల్లి

కృష్ణారావు చిత్రపటానికి పాలాభిషేకం

రుణమాఫీ డబ్బులు ఖాతాలో జమ

కావడంతో రైతులు సంబరాలు

అక్షర విజేత వీపనగండ్ల: వీపనగండ్ల మండల కేంద్రంలో గురువారం నాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు రైతులు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటను నిలబెట్టుకొని ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇవ్వడం జరిగింది. ప్రతి రైతు ఖాతాలో రుణమాఫీ డబ్బులు వేయడం జరిగిందని రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనందంతో గ్రామంలో సంబరాలు చేసుకోవడం జరిగింది. సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి జూపల్లి కృష్ణారావు చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే అది శిలా శాసనం.. అందుకు నిదర్శనమే రుణమాఫీ అని హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తుందని మాటలు చెప్పే పార్టీ కాదు..!! కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట మీద నిలబడుతుందని వారు అన్నారు. ఇప్పటికే ఇచ్చిన 6 గ్యారంటీలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇలా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి అమలు చేసుకుంటూ వస్తున్నాడని కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పుకొస్తున్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి,ఎంపిటిసిల పోరం జిల్లా అధ్యక్షుడు మాజీ ఇంద్రకంటి వెంకటేష్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోదాల బీరయ్య,కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వంగల వెంకటరెడ్డి,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నక్క విష్ణు,కాంగ్రెస్ పార్టీ నాయకులు సమ్మిరెడ్డి రవీందర్ రెడ్డి,రఘునాథ్ రెడ్డి,వల్లభాపురం నారాయణరెడ్డి,పోతుల వెంకటరెడ్డి, వైయస్ వెంకటయ్య, చిన్నారెడ్డి,బాస్పరాజు గౌడ్,మీసాల మోహన్,బిచ్చన్న,కృష్ణ,ముంత రాజు,ముదిగొండ గోపి, కావలి మహేష్, వార్డ్ నెంబర్ ఎల్లయ్య,యాదయ్య, ఎల్ఐసి నరేందర్ రెడ్డి,వంశి గౌడ్,తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు,రైతులు పాల్గొన్నారు.

ప్రజా పాలనలో పడకేసిన జల్ పల్లి మున్సిపాలిటీ పారిశుద్ధ్యం

మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

అక్షర విజేత మహేశ్వరం డెంగ్యూ నివారణ చర్యలో భాగంగా మున్సిపల్ అధికారుల సమీక్ష సమావేశంలో అధికారుల అలసత్యం బట్టబయలు..అధికారుల ఆలసత్యం పై ఆగ్రహం వ్యక్తం చేసిన మాజీ మంత్రి మహేశ్వరం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గంలోని జల్ పల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో జరిగిన డెంగ్యూ నివారణ చర్యలో భాగంగా అధికారులతో జరిపిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు సబితా ఇంద్రా రెడ్డి. సమీక్ష సమావేశంలో ముఖ్యంగా ప్రజలు డెంగ్యూ బారిన పడకుండా నివారణకు చర్యలు ఎలా తీసుకోవాలి శానిటేషన్ మీద ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులకు దిశా నిర్దేశం చేయటం జరిగినది, మరియు సిబ్బంది కొరత, అధికారుల అలసత్యం మీద ఆగ్రహం వ్యక్తం చేస్తూ... ప్రజలకు ఎటువంటి ఇబ్బంది రాకుండా శానిటేషన్ మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, డెంగ్యూని అరికట్టాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యులుసబితా ఇంద్రా రెడ్డి,ఒక అడుగు ముందుకు వేసి స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ఉదయం 5 గంటల నుంచి నేను స్వయంగా పాల్గొంటాను, అదేవిధంగా స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఈ సమీక్ష సమావేశంలో చైర్మన్ , వైస్ చైర్మన్, కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ శానిటేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రతి అడుగు రైతు సంక్షేమం కోసమే

ఏకకాలంలో పంట రుణమాఫీ చేసిన ఏకైక

ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కనకయ్య గౌడ్

జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మల్లేశం గౌడ్

అక్షర విజేత గజ్వేల్ :(మర్కుక్)ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రుణమాఫీ చేయడం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరూపించి చూపించారని మర్కుక్ మండల పార్టీ అధ్యక్షులు కనకయ్య గౌడ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మల్లేశం గౌడ్ అన్నారు. మర్కుక్ మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఏకకాలంలో పంట రుణమాఫీ చేస్తున్న తరుణంలో రైతులు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తొలిరోజే 11.50 లక్షల కుటుంబాలకు రుణమాఫీ చేయడం సంతోషకరంగా ఉందని అన్నారు.దశబ్ద కాలం నుండి రైతు రుణమాఫీ జరగక రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను చూసినా కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో మర్కుక్ మండలంలో 1543 మంది రైతులకు మొదటి దశలో లక్ష రూపాయల రుణమాఫీ చేయడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, రాష్ట్ర ప్రజలు గర్వించదగ్గ విషయమని అన్నారు. రానున్న 15 రోజుల్లో మిగతా రైతుల రెండు లక్షల రుణమాఫీ కూడా ఏకకాలంలో చేయడం జరుగుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం సంతోషకరంగా ఉందని అన్నారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల,కార్యకర్తల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ర్యాకం యాదగిరి,కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్,నాయకులు క్రాంతి కుమార్, నర్సింలు,జితేందర్ రెడ్డి,నాగేందర్ రెడ్డి, సుధాకర్ గౌడ్,తిరుపతి రెడ్డి, నరాం రెడ్డి,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీని కలిసిన ట్రస్మా నాయకులు

అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-ఇటీవల నూతనంగా జిల్లా ఎస్పీగా పదవి భాద్యతలు చేపట్టిన డి.వి శ్రీనివాస్ రావు ను తెలంగాణ గుర్తింపు పొందిన పాఠశాలల సంఘం (ట్రస్మా) నాయకులు మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్చము, శాలువ, జ్ఞాపిక తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు పరదేశీ దేవభూషణం గౌరవ అధ్యక్షుడు పెద్దపల్లి కిషన్ రావ్ ప్రధాన కార్యదర్శి తిరుపతి చారి వర్కింగ్ ప్రెసిడెంట్ దిక్కొండ సంజీవ్ కుమార్ స్పోక్స్ పర్సన్ నరేందర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ జమీల్ జిల్లా ఉపాధ్యక్షులు ఆలుగొట్టు తిరుపతి, రావణ్ బొరాయి, మిరాజ్ హుస్సేన్ కాగజ్ నగర్ డివిజన్ ప్రెసిడెంట్ ఎస్ ఆర్ సంతోష్, ప్రధాన సలహాదారులు గోపాల్, మహేశ్వరరావు కార్యనిర్వాహక కార్యదర్శులు మాలిక్ రాధాకృష్ణ చారి తదితరులు పాల్గొన్నారు

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

రుణమాఫీ పట్ల అంబరాన్నింటిన రైతు సంబరాలు

భారీగా బైక్ ర్యాలీలు

బాణాసంచాలు టపాకాయలు కాల్చుతూ స్వీట్లు పంపిణీ

రైతుల్లో మిన్నంటిన సంతోషం వెల్లివిరిసిన ఆనందం

వ్యవసాయాన్ని పండుగ చేసిన కాంగ్రెస్

అప్పుల ఊబి నుంచి రైతులను గట్టెక్కించిన రేవంత్ కు కృతజ్ఞతాభివందనం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

అక్షరవిజేత, పాపన్నపేటదేశానికి వెన్నెముక ఐన అన్నదాతలను అప్పుల ఊబి నుంచి గట్టెక్కించి, రైతులకు వెన్ను దన్నుగా ఉండి వ్యవసాయ క్షేత్రం వైపు నడిపించే బృహత్ సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకొని రూ. 2 లక్షల రుణమాఫీ అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మెదక్ జిల్లా పాపన్నపేట మండల రైతులు కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. పాపన్నపేట మండలంలోని మల్లంపేట వివిధ రైతు వేదికల వద్ద వివిధ గ్రామాల్లో రుణమాఫీ సంబరాలు అంబరాన్నంటాయి. ఎఐసిసి అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుల నాయకత్వం వర్ధిల్లాలని, ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన రుణమాఫీ తో పాటు ఆరు గ్యారెంటీలను అమలు చేసి చేతల్లో చూపించారని రైతులు, కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ భారీగా బైక్ ర్యాలీలను నిర్వహించారు. భారీ బ్యాండ్ మేళా తాళాల మధ్య పండుగ వాతావరణం లో బాణ సంచాలు, టపాకాయలు కాల్చితూ స్వీట్లను పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. మొదటగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుల్లన్నగారి ప్రశాంత్ రెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ రైతు కిసాన్ సెల్ అధ్యక్షులు పబ్బతి ప్రభాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోవింద్ నాయక్, కొత్తపల్లి సొసైటీ చైర్మన్ త్యార్ల రమేష్, మాజీ జెడ్పిటిసి సభ్యులు లింగన్నగారి మల్లప్ప, ఏడుపాయల మాజీ చైర్మన్ లు కే నర్సింలు గౌడ్, పార్శి నర్సింలు, ఎంపీపీ మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి గౌస్, పాపన్నపేట మాజీ ఎంపీటీసీ సభ్యులు ఆకుల శ్రీనివాస్, డిసిసి అధికార ప్రతినిధి శెట్టి శ్రీకాంత్ అప్ప, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పి ప్రశాంత్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, గోవింద్ నాయక్, త్యార్ల రమేష్ లు మాట్లాడుతూ రైతులను రాజులుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అన్నారు. వ్యవసాయాన్ని పండుగ చేస్తూ రైతుల ముఖాల్లో రుణ మాఫీతో సంతోషాన్ని నింపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రైతులకు అండగా నిలిచి ఏకకాలంలో రుణమాఫీ చారిత్రాత్మక ఘట్టమన్నారు. రైతు రుణమాఫీలో భారతదేశానికి ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలుస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలు శిలాశాసనం అన్నారు.ఆనాడు సోనియా హామీ ఇచ్చి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. రుణమాఫీ గురించి హామీ ఇచ్చి నేడు రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేసిందని సగర్వంగా చెబుతున్నామని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో రైతు సంక్షేమానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెద్దపీట వేసి రుణమాఫీ అమలు చేస్తుందన్నారు. మల్లంపేటలో రైతు వేదికలో రుణమాఫీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు, రైతులు వీక్షించారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రుణమాఫీ ప్రారంభ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యక్ష ప్రసారం ద్వారా రైతుల ఖాతాల్లోకి రుణమాఫీ నిధులను జమ చేశారు. రైతులు చప్పట్లతో హర్షంవ్యక్తం చేస్తూ, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి వర్గానికి, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

దేశానికి వెన్నెముక వంటి రైతును రాజు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం...

అక్షర విజేత ధరూర్రైతులకు ఇచ్చి మాటను నెరవేర్చిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసి రైతుల నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక నందు రైతు రుణమాఫీ నిధులు విడుదల సందర్భంగా ఏర్పాటు చేసిన లిసీఎం రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కవ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో రైతులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మరియు జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ గారు రైతులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ను వీక్షించారు.ట్రాక్టర్ ర్యాలీలను ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు.సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి రైతులతో కలిసి ఎమ్మెల్యే పాలాభిషేకం చేశారురైతులకు 1లక్ష రుణమాఫీ అయిన సందర్భంగా ఎమ్మెల్యేకి రైతులు గజమాలతో ఘనంగా సత్కరించారు వీడియో కాన్ఫరెన్స్ లో సీఎం మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రం నాలుగు కోట్ల ప్రజల కోసం సోనియా గాంధీ ఆరు గ్యారెంటీలను పథకాలను ప్రవేశపెట్టడం జరిగింది. వరంగల్ సభలో గౌరవ రాహుల్ గాంధీ గారు రైతుల కోసం రైతును రుణమాఫీని రెండు లక్షల రూపాయలు చేస్తామని ఎన్నికల సమయంలో చెప్పిన ప్రకారం నేడు మొదటి విడతలు రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ చేయడం జరుగుతుంది. దశలవారీగా రెండు లక్షల రూపాయలు రైతులకు రుణమాఫీ చేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్క రైతు కుటుంబానికి రెండు లక్షల రుణమాఫీ వర్తిస్తుంది. దీనికి రేషన్ కార్డు తప్పనిసరి కాదు రైతు పట్టా పాస్ బుక్ ఉన్న ప్రతి ఒక్కరితో కుటుంబానికి డిసెంబర్ 2018 నుండి 2023 వరకు రైతులకు బ్యాంకులలో ఉన్న రుణమును ప్రభుత్వమే బ్యాంకర్లతో మాట్లాడి బ్యాంకులో జమ చేయడం జరుగుతుంది. దీనితో రైతుల యొక్క రుణ ము మాఫీ కావడం జరుగుతుంది. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసే విధంగా ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేయడం జరుగుతుంది ఇప్పటికే ఐదు గ్యారెంటీలు పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. త్వరలోనే రైతులకు సంబంధించిన రైతుబంధు రైతులకు సంబంధించిన పథకాలను రైతుల పండించిన వరి ధాన్యమును ప్రభుత్వమే కొలుచుకోలు చేసే విధంగా కృషి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం చేసే విధంగా అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతకు కాంగ్రెస్ పార్టీ సోనియమ్మ రాహుల్ గాంధీ ఆశీస్సులతో కృషి చేస్తామని తెలిపారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత రైతులకు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఎన్నికల సమయంలో ఏ విధంగా మాట ఇచ్చారు ఆ మాటను నేటి నుంచి నెరవేర్చుకోవడం జరుగుతుంది. ముందుగా మొదటి విడతలు లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తూ నిధులను విడుదల చేసి బ్యాంకర్లో వేయడం జరిగింది. ఆగస్టు నాటికి చెప్పిన మాట ప్రకారం రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేసే విధంగా సీఎం కాంగ్రెస్ పార్టీ కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ చేయడంతో గ్రామాలలో రైతులు ఆనందానికి ఉత్సాహంతో గ్రామ గ్రామాన పండగ వాతావరణం నెలకొల్పన జరిగింది.ఏకకాలంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రెండు లక్షల రుణమాఫీ చేస్తున్న శుభ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియమ్మ కి, రాహుల్ గాంధీ కి, సీఎం రేవంత్ రెడ్డి కి ,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ రైతాంగం తరపున ప్రత్యేక ధన్యవాదాలు..ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్ జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ రఘు కుమార్ శెట్టి,కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, డి.ఆర్ విజయ్, ఉరుకుంద, డి.వై రామన్న, రఘువర్ధన్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్, నవీన్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, భీమ్ రెడ్డి, వీరన్న గౌడ్, శ్రీరాములు, రంగస్వామి బాల కృష్ణారెడ్డి, గోవిందు, పురుషోత్తం రెడ్డి, సంతోష్ సంజీవ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ను సన్మానించిన :యూనియన్ జిల్లా నేత జయప్రకాష్

అక్షర విజేత వడ్డేపల్లి జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ మాజీ ఎమ్మెల్యే,ఏ ఐ సి సి కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ ను శాంతినగర్ లోని క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ (ఐ ఎన్ టి యు సి) జోగులాంబ గద్వాల జిల్లా ప్రెసిడెంట్ ఆర్ పి జయప్రకాష్ బొకే ఇచ్చి శాలువా కప్పి, పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఆశాలకు ఫిక్సెడ్ వేతనం 18000/- రూపాయలు ప్రతి నెల ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆశాలు సుజాత,మంజుల,జయంతి,మహాలక్ష్మి,రేణుక,సావిత్రి తదితరులు ఉన్నారు.

రైతు ఆత్మ గౌరవాన్ని నిలబెట్టేందుకు రుణమాఫీ

కాంగ్రెస్ నాయకులు ఎర్రి నరసింహారావు.

అక్షర విజేత తల్లాడ:తెలంగాణ రాష్ట్రంలో ఏదైతే ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైన్యం, దేశానికి వెన్నెముక అయినటువంటి రైతులకి రుణమాఫీ ప్రకటించడం రైతుల్లో వారి కుటుంబాల్లో ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారు, సందర్భంగా తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు ఎర్రి నరసింహారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఖమ్మం జిల్లా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, బట్టి విక్రమార్క, ఎమ్మెల్యే మట్ట రాగమై, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్, వీరందరికీ తల్లాడ మండల రైతులందరి తరఫున అభినందనలు తెలిపినారు, అదేవిధంగా రాష్ట్రంలో రైతులు పక్షాన నిలబడిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన చెప్పడం జరిగింది ఇప్పుడైనా ఎప్పుడైనా సరే రైతులు పేదలు బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా నిలబడే ప్రభుత్వం కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన కొనియాడారు , రుణమాఫీ విషయంలో తెలంగాణ రాష్ట్రం మొత్తం ఆనందంతో ఉన్నారు, ఈ రాష్ట్రంలో రుణమాఫీ చేస్తే ఆర్థిక ఇబ్బందులు వస్తాయని ఆర్థిక నిపుణులు చెప్పారు, అయినా గాని ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, ఇచ్చిన మాటకు కట్టుబడి రుణమాఫీ చేస్తున్నాం అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

అమెరికా అధ్యక్షుడు

జో బైడెన్‌కు సోకిన రోనా వైరస్

న్యూయార్క్ జూలై 18 అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌కు కరోనా వైరస్ సోకింది. దగ్గు, జలుబు, స్వల్ప అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్టు వైట్‌హౌస్ ఓ ప్రకటనలో వెల్లడించింది. డెలావేర్ సముద్ర తీరంలోని తన ఇంట్లో చికిత్స తీసుకుంటున్నట్లు పేర్కొంది. బైడెన్‌కు పాక్స్‌లోవిడ యాంటీ వైరస్ డ్రగ్ ఇచ్చినట్లు వివరించింది. అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచారం చేస్తుండగా లాస్ వేగాస్‌లో ఆయన వైరస్ బారిన పడ్డారని తెలిపింది. దగ్గు, జలుబు ఉండడంతో కోవిడ్ పరీక్ష నిర్వహించగా పాజిటివ్ వచ్చింది. ఇవాళ ఆయన యునిడోస్‌లో ప్రచారం ప్రసంగించాల్సి ఉండగా అర్థంతరంగా ఆ పర్యటనను నిలిపివేసి డెలావేర్ కు బయలుదేరారు.

.రైతుల 2లక్ష రుణమాఫీ పట్ల హర్షం వ్యక్తం చేసిన మల్దకల్ మండల ప్రజలు...

అక్షర విజేత మల్దకగద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మల్దకల్ మండల కేంద్రంలో రైతు వేదిక దగ్గర రైతున్నల సంబరాలు రైతున్నల కోసం రుణమాఫీ ఇచ్చి మాట నిలబెట్టుకున్న ప్రజా ప్రభుత్వం రైతు బాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి.గద్వాల ఎమ్మెల్యే బండ్ల కిష్ణ మెహన్ రెడ్డి సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటాన్నికి పాలాభిషేకం చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలో రైతుల 2లక్ష రుణమాఫీ చేసి ఇచ్చిన మాటలో మొదటి విడతగా 1లక్ష లోపు రుణమాఫీ చేస్తూ మాట నిలబెట్టుకున్న సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ. సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటాన్నికి గురువారం నాడు మల్దకల్ మండల కేంద్రంలో రైతు వేదిక దగ్గర లికాంగ్రెస్ నాయకులు మల్దకల్ మండలం కాంగ్రెస్ కార్యకర్తల అధర్వంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగామాజీ ఎంపీపీ రాజా రెడ్డి పాటు పిసిసి చైర్మన్ తిమ్మా రెడ్డి మల్దకల్ మండల పార్టీ అద్యక్షుడు వెంకటన్న మల్దకల్ మండల మాజీ సర్పంచ్ యాకోబు మాజీ యంపీ యంపీ వీరన్న మరియు నీలిపల్లి విష్ణు పెద్దపల్లి అజయ్ అన్న నర్సింహా రెడ్డి పరుశురాముడు కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు తిమ్మప్ప కార్యకర్తలు గ్రామ పెద్దలు నాయకులు కలిసి సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటాన్నికి పాలాభిషేకం చేసి సంబరాలను అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరిగింది.ఈ సందర్భంగా రైతు రాజు రైతన్నలందరూ బాగుంటేనే మనందరం బాగుంటామన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో హామీలో భాగంగా ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని సోనియాగాంధీ ఆశీస్సులతో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఆగష్టు 15 నాటికీ రైతులకు రుణమాఫీ చేస్తామన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల పరిపాలనలో రైతులకు ఇచ్చిన హామీ లను నెరవేర్చలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పిన విధంగానే మొదటి విడతగా 1 లక్ష లోపు రుణమాఫీ కి శ్రీకారం చుట్టారని హర్షం వ్యక్తం చేశారు.సీఎం రేవంత్ రెడ్డి కీ మల్దకల్ మండల ప్రజల తరపున రైతాంగం తరపున వారికీ మల్దకల్ మండల తరుపున మాజీ ఎంపీపీ వై రాజా రెడ్డి తిమ్మారెడ్డి అజయ్ అన్న వెంకటన్న వీరన్న హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ మండలం కాంగ్రెస్ నాయకులు పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

హత్యాయత్నానికి యత్నించిన నిందితుల అరెస్ట్

అక్షర విజేత మల్యాల కొండగట్టుమల్యాల మండలం మ్యాడంపెల్లి గ్రామానికి చెందిన గుర్రం చిన్న మల్లయ్య పై హత్యాయత్నానికి ప్రయత్నించిన వ్యక్తులను ఎస్ఐ నరేష్ నమ్మకమైన సమాచారం బుధవారం రోజున మద్యాహ్నం ఎ 1 బాసవేని అంజి అతని అన్న ఎ 2 బాసవేని గంగాధర లను వారి ఇంటి వద్ద పట్టుకొనిఅరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ప్రెస్ నోట్ లో తెలిపారు.గుర్రం ఛిన్నమల్లయ్య కొడుకు గుర్రం రాజ్ కుమార్,(23)బాసవేని గంగాధర్ యొక్క బిడ్డ ఇద్దరు కలిసి గత కొంత కాలంగా ప్రేమించుకుంటున్నారు.ఇట్టి ప్రేమ విషయం వాళ్ళ ఇంట్లో తెలియాగ,గత కొంత కాలంగా వీరి ఊరు కుటుంబాల మద్య గొడవలు జరుగుతున్నాయి.పలుమార్లు బాసవేని గంగాధర, అతని తమ్ముడు,బాసవేని అంజి లు గుర్రం రాజ్ కుమార్ ను వారి బిడ్డను మరిచిపొమ్మని లేక పోతే చంపుతామని బేరించినారు.అయిన పట్టించుకొనకుండా గుర్రం రాజ్ కుమార్ ఎలాగైనా గుర్రం రాజ్ కుమార్ ను చంపాలని బాసవేని అంజి, అతని అన్న బాసవేని గంగాధరలు నిర్ణయించుకొని 14వ తేదీ రోజుననే రాత్రి అందదా 9 గంటలకు అతని ఇంట్లోకి వెళ్ళగా ఇంట్లో రాజ్ కుమార్ లేకపోవడంతో ఇంట్లోనే ఉన్న గుర్రం చిన్న మల్లయ్యను బాసవేణి అంజి తనతో తెచ్చుకున్న కత్తితో కడుపులో,ఛాతీ పైన పొడిచి అక్కడే ఇంట్లోనే ఉన్న పిట్టల అంజయ్య అడ్డుపడగా బాసవేణి గంగాధర వచ్చి వారిని నెట్టేసి బాసవేణి అంజిని తనతో ఇంట్లో బయటకు తీసుకొచ్చి పారిపోయారు.గుర్రం రాజ్ కుమార్ పిర్యాదు మేరకు ఎస్సై నరేష్ కేసు నమోదు చేసుకొని నిందితులను పట్టుకుని కోర్టు ముందు హాజరు పరుచారు.కార్యక్రమంలో సీఐ నీలం రవి ఎస్సై నరేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కొత్త గోల్ తండా గ్రామంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో రైతు రుణమాఫీ సంబురాలు

రుణ మాఫీ తెలంగాణ చరిత్రాత్మక నిర్ణయం.

అనంతగిరి మండలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ భానోతు బాబు నాయక్

అక్షరవిజేత కోదాడసూర్యాపేట జిల్లా అనంతగిరి మండల పరిధిలోని కొత్త గోల్ తండా గ్రామంలో అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్ ఆధ్వర్యంలో నాయకులు మరియు రైతులతో కలిసి రైతు సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం రైతులందరికీ రుణమాఫీ ప్రకటించిన సందర్భంగా రైతులందరితో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మరియు రాష్ట్ర పౌర శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి పాలాభిషేకం చేయడం జరిగింది.బాణసంచా కాల్చి సంబరాలు జరుపు కున్నారు.వరంగల్ డిక్లరేషన్ సభ లో రాహుల్ గాంధీ సమక్షంలో తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని మాట ఇవ్వడం జరిగిందని అన్నారు.మాటకు కట్టుబడి సీఎం శ్రీ రేవంత్ రెడ్డి మంత్రులు శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు. ఉత్తంకుమార్ రెడ్డి గురువారం రోజు నాలుగు గంటలకు మొదటగా లక్ష రూపాయలు వరకు రుణమాఫీ చేయడం జరుగుతుందని అన్నారు.తెలంగాణలో ఒకే సారి రుణమాఫీ చేయడం,ఇది ఒక చారిత్రాత్మక నిర్ణయమని, ఆగస్టు 15 లోగా రెండు లక్షల రుణమాఫీ జరుగుతుందని అన్నారు.రైతులు ఆర్థికంగా ఎదగాలని ఆనాడు మేనిఫెస్టో చైర్మన్గా శ్రీధర్ బాబు ఉండి రైతు కష్టాలు తెలిసిన వ్యక్తిగా మేనిఫెస్టోలో రెండు లక్షల వరకు రుణమాఫీ అంశాన్ని పొందుపరచారని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రం అప్పుల ఊబిలో ఉన్న కూడా ఇచ్చిన మాట కోసం రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగింది అన్నారు.ఇది ప్రజా ప్రభుత్వం అని రైతులు మా మీద పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టు కున్నామని అన్నారు.రైతే రాజు చేయలనిదే మా లక్ష్యం అని అన్నారు.రానున్న రోజులలో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా కృషి చేస్తామని అన్నారు.ఈ ప్రాంత రైతులందరి తరపున ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బానోతు శంకర నాయక్. నాలుగో వార్డ్ నెంబర్ శీను. సోమ్లు నాయక్. తార సింగ్. శంకర్. బోడ శీను. వినోద్. హప్ప .బాలాజీ రైతులు తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీతో రైతుల ముఖాల్లో వెల్లువిరిసిన ఆనందం.

కాంగ్రెస్ నాయకులు బిపి నాయక్.

అక్షర విజేత తల్లాడ/బోనకల్:కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీ చేసి రైతుల కుటుంబాలలో ఆనందం నింపారు.స్థానిక మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఏకకాలంలో రైతు రుణమాఫీ నిధులు విడుదల కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్న యువనేత బీపీ నాయక్.ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ ఆనాడు వరంగల్ రైతు సంఘర్షణ సభ సాక్షిగా విపక్ష నేత రాహుల్ గాంధీ రైతులు తమ కడుపు ఎండబెట్టుకొని మన కడుపు నింపే రైతుల పక్షాన కేంద్ర ప్రభుత్వం మద్దతు ఇవ్వకుండా అడ్డదిడ్డమైన నల్ల చట్టాలను తయారు చేసి రైతులను నష్టాలను కలిగిస్తూ ఆత్మహత్యలకు గురి చేసిందని. రాష్ట్రంలో కూడా కేసీఆర్ రుణమాఫీ సాధ్యం కాని పని అని అలాంటి ఆలోచనలు ఉంటే మానుకోవాలని రైతులను అవహేళన సందర్భాలు ఉన్నాయని అన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని రాహుల్ గాంధీ మాట ఇచ్చారు.ఇచ్చిన మాటను నెరవేచ్చే విధంగా కష్టకాలంలోనూ ప్రభుత్వం ఏర్పడిన ఏడు నెలల్లోనే లక్షలాది రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయడం చారిత్రాత్మక ఘటన అని, చరిత్రలో గొప్పగా లిఖించబడ్డ రోజు అని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సహచర మంత్రివర్గ బ్యాంకర్లు అధికారుల సమన్వయంతో రుణమాఫీ చేయడం రాష్ట్ర అభివృద్ధికి శుభసూచకమని అన్నారు. రుణమాఫీ గురించి ఊరువాడ రైతులందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని. పండించిన పంట ఇంటికొచ్చినంత ఆనందంగా ఉందని పలువురు ఆనంద భాష్పాలు చూపించారని అన్నారు.రైతులకు భరోసా కలిగిస్తూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం భారీ స్థాయిలో రుణమాఫీ చేసి దేశానికి ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో కాంగ్రెస్ పార్టీ తమ పరంపర కొనసాగిస్తున్నారని, ప్రజలు, రైతుల మద్దతు వారి ఆశీస్సులు ఈ ప్రభుత్వాన్ని ఉంటాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో మండలంలోని ముఖ్య నాయకులు, రైతులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలి

పీఆర్టీయూ టీ. జీ రెబ్బెన

అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-పీఆర్టీయూ టీ .జీ రాష్ట్ర శాఖా పిలుపు మేరకు 2024సంవత్సరానికి సంబందించిన సభ్యత్వ నమోదు కార్యక్రమం జడ్పీహెచ్ఎస్. ఎంపీపీఎస్. నవేగాం యందు ముఖ్య అతిథిగా పాల్గొని రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వెంకటేశ్వర్లుగారి ఆధ్వర్యంలో ప్రారంభించారు ఈ సందర్భంగా మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యస్. అనిల్ కుమార్ బి. సదానందం మాట్లాడుతూ గత నెలలో బదిలీ ప్రక్రియ చేపట్టినప్పటికి ఉపాధ్యాయులను రిలీవ్ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు బదిలీ అయినా ఉపాధ్యాయుల స్థానం వి .వి లను నియమించి బదిలీ అయినా ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలన్నారు పాఠశాలల్లో పారిశుధ్య కార్మికులు లేక పాఠశాల పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంతో విద్యార్థులు ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారన్నారు గత నెలలో చేపట్టిన పదోన్నతులలో ఒకొక్క ఉపాధ్యాయుడికి రెండు, మూడు సబ్జెక్టులలో పదోన్నతి కల్పించడం తో అర్హులు అయినా ఉపాధ్యాయులకు పదోన్నతులు పొందలేకపోయారు మిగిలిన పదోన్నతులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు 317 చీకటి జీవో .ద్వారా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులను వెంటనే వారి స్థానిక జిల్లాలకు పంపించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు టి. ప్రవీణ్ కార్యదర్శి వెంకటేష్ గురుపాదం ప్రవీణ్ విజయ్ రవి రజిత రోజారమణి తదితరులు పాల్గొన్నారు

శ్రీవారిని దర్శించుకున్న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

తిరుమల జూలై 18కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ గురువారం తెల్లవారుజామున తిరుమల లో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.మంత్రి రాక సందర్భంగా టీటీడీ జెఈవో వీరబ్రహ్మం, ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికి గర్భగుడి వద్దకు తీసుకెళ్లారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో ఆయనకు వేదపండితులు వేదాశీర్వచనం అందించారు. అనంతరం జేఈవో శ్రీవారి తీర్థప్రసాదాలు, శ్రీవారి చిత్రపటాన్ని అందజేశారు.

Printed, published and owned by B.ANILKUMAR,H.NO 2-6 , tharigoppula, jangaon dist ; pin : 506224 , Telangana state, published at DAIWIK PUBLICATIONS PVT.LTD.Printed at SNEHITHA PRINTERS ,HNO :2-6 , tharigoppula ,jangan Dist .Pin 506224 , Telangana state .
Editor B.ANILKUMAR ,RNI NUMBER TELTEL/2021/81079 ,Cell :7702866885 , vijethatelugudaily@gmail.com